RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 353, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 28 - మార్చి - 2026 , వెల రూ.5/-



## గుజరాత్‌లో క్షేత్రస్థాయి నుంచే అవినీతిని ఊడ్చేస్తాం

- 'ఈసారి చీపురు (ఆప్ గుర్తు) ఉపయోగించి పాత రాజకీయ వ్యవస్థను ఊడ్చివేయాలి"
- అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయి
- గుజరాత్ ప్రజలకు సరైన ప్రత్యామ్నాయం లేదని, ఇప్పుడు ఆప్ రూపంలో అది అందుబాటులోకి వచ్చింది
- స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఇంకా ఖరారు కాలేదు

# బతుకులు బుగ్గి

## డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

- ★ మార్కాపురం శివారులో టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ★ ఐదు నెలల పసికందు సహా 14 మంది సజీవ దహనం
- ★ 29 మందికి గాయాలు
- ★ గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలు
- ★ రోడ్డు మూలమలుపులో మృత్యువు మాటేసింది
- ★ బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవటం, రోడ్డు మార్కింగ్‌లపైన అవగాహన కొరవడటం కూడా ప్రమాదానికి కారణం



అమరావతి: వారంతా ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని వెళ్లారు. శ్రీరామనవమి పండగ ఉందని సొంతూళ్లకు బయల్దేరారు. మరో రెండు గంటల్లో గమ్యస్థానం చేరిపోయేవారే.. అంతలో ఉన్నట్టుండి పెద్ద శబ్దం.. మంటలు.. పొగ.. మిగతా..2లో



బండారు పద్మ, పొదిలి మహేంద్ర, నార్సింగి ప్రభావతి, చైత్ర, ఆత్మకూరి చిన్నయ్య, గుల్లపల్లి వెంకటేశ్వర్లు, కత్తి జయరాములు, ముత్తంగి వెంకటేశ్వర్లు

## బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'

### అయోధ్యలో అద్భుతం

- అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి
- సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు
- ఈ అద్భుత ఘట్టం వెనుక ఆధునిక విజ్ఞానశాస్త్రం ఉంది
- శ్రీరాముడు సూర్యవంశస్థుడు కావడంతో, ఆయన జన్మదినాన సాక్షాత్తు సూర్యభగవానుడే తిలకం దిద్దినట్లుగా భక్తులు ఈ ఘట్టాన్ని భావిస్తారు



ఢిల్లీ: అయోధ్య రామమందిరంలో శ్రీరామనవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. నూతన ఆలయ ప్రతిష్ఠాపన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి కాగా, ఈ ఉత్సవాల్లో మిగతా..2లో

## ఇరాన్ నుంచి మాకు గిఫ్ట్ వచ్చింది... 10 చమురు ట్యాంకర్లను పంపించింది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్య

జలసంధి వద్ద ఇరాన్ ఎలాంటి టోల్ ఛార్జీని వసూలు చేయలేదు



- హర్మూజ్ మీదుగా వస్తున్న ఆయా ట్యాంకర్లపై పాకిస్థాన్ జెండాలు ఉన్నట్లు వెల్లడి
- పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ భావించిందని, కానీ తాము అడుగుపెట్టేసరికి వారికి కష్టంగా మారింది

# భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలి

## భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

- ★ పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- ★ భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన
- ★ మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం
- ★ తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ
- ★ శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ





హైదరాబాద్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిగతా..2లో



## ముహూర్తం ఫిక్స్.. ఏప్రిల్ 25న కవిత కొత్త పార్టీ

### అదే రోజు పార్టీ పేరు జెండాను ప్రకటిస్తాం

నిజామాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. "యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు.

## తెలంగాణ ఆర్ఆర్ఆర్: దక్షిణ భాగానికి కేంద్రం ఓకే.. మంత్రి గడ్కరీ లేఖ



హైదరాబాద్: తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీ ప్రక్రియను ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నిన్న లేఖ రాశారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, డీపీఆర్ రూపకల్పన కోసం ఇప్పటికే ఒక ప్రత్యేక కన్సల్టెన్సీని కూడా నియమించినట్లు గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ఇది తెలంగాణ ప్రజలకు శుభవార్త అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చే 'గేమ్ ఛేంజర్' అవుతుందని అన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర మంత్రి గడ్కరీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం"

- ఇరు దేశాల మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయి
- "భారత్‌తో మా అద్భుతమైన సంబంధం రాబోయే కాలంలో మరింత పటిష్ఠమవుతుంది
- ప్రధాని మోదీపై ట్రంప్ ప్రశంసలు.. పశ్చిమాసియా సంక్షోభం వేళ ఆసక్తికర పరిణామం
- వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతిస్తుంది



ఢిల్లీ: పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం" అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియాలో మిగతా..2లో

## ఆ తగ్గింపు కంపెనీలకే... వినియోగదారులకు కాదు చమురు ధరలపై స్పష్టత ఇచ్చిన కేంద్రం



పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం

## నేపాల్ నూతన ప్రధానమంత్రికి భారత ప్రధాని మోదీ శుభాకాంక్షలు



- ఇరు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన
- "నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్ షాకు హృదయపూర్వక అభినందనలు

# భగ్గుమంటున్న ఎండలు..

## 41 మండలాలకు వడగాలుల హెచ్చరిక

- మార్చి నెల ముగియకముందే భానుడు భగభగ
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ
- రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం
- కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరుగుతోంది. మార్చి నెల ముగియకముందే భానుడు భగభగమంటున్నాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ మిగతా..2లో

## అమరావతిలో దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ



- విద్యా రాజధానిగా అమరావతి.. తరలివస్తున్న దిగ్గజ సంస్థలు
- దేశంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషనల్ హబ్) శరవేగంగా రూపుదిద్దుకుంటోంది
- రూ.1,000 కోట్ల పెట్టుబడితో, 7,000 మంది విద్యార్థుల సామర్థ్యంతో ఈ క్యాంపస్ నిర్మాణం
- నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం మిగతా..2లో

### ఇరాన్ నుంచి మాకు గిఫ్ట్ వచ్చింది...

## 10 చమురు ట్యాంకర్లను పంపించింది

ఢిల్లీ: ఇరాన్ నుంచి తమకు పెద్ద గిఫ్ట్ వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ 10 చమురు ట్యాంకర్లను పంపించిందని ఆయన తెలిపారు. హర్మూజ్ జలసంధి గుండా వీటిని పంపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ జలసంధి వద్ద ఇరాన్ ఎలాంటి టోల్ ఛార్జీని వసూలు చేయలేదని అన్నారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు. హర్మూజ్ మీదుగా వస్తున్న ఆయా ట్యాంకర్లపై పాకిస్థాన్ జెండాలు ఉన్నట్లు వెల్లడించారు. పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ భావించిందని, కానీ తాము అడుగుపెట్టేసరికి వారికి కష్టంగా మారిందని ట్రంప్ అన్నారు. ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఒమన్ దేశాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవడానికి ఇరాన్ వద్ద పక్కా ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. అందుకే ఆ దేశాల పైకి క్షిపణులను ప్రయోగించిందని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాల పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణుల్లో కొన్ని యుద్ధం ప్రారంభానికి చాలాకాలం ముందే గురిపెట్టి ఉన్నాయని ట్రంప్ అన్నారు. ఆయుధాలను లోడ్ చేసి దాడులకు సిద్ధంగా ఉంచిందని ఆరోపించారు. అయితే అమెరికా దాడి నేపథ్యంలో అంతా నిర్వీర్యమైందని అన్నారు.

ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయి

ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ అన్నారు. యుద్ధాన్ని నిలిపివేసేందుకు రూపొందించిన పదిహేను పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ముందు ఉంచినట్లు అమెరికా వెల్లడించింది. ఒప్పందం కుదురుతుందని, ఉద్రిక్తతలు తగ్గుతాయని స్టీవ్ విట్కాఫ్ అభిప్రాయపడ్డారు.

### ఆ తగ్గింపు కంపెనీలకే... వినియోగదారులకు కాదు

## చమురు ధరలపై స్పష్టత ఇచ్చిన కేంద్రం

ఢిల్లీ: వాహనదారులకు పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో ఎలాంటి ఊరట లభించలేదు. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు చేరదని, రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత అంతర్జాతీయ ధరల ప్రకారం, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ. 26, లీటర్ డీజిల్‌పై రూ. 81.90 చొప్పున నష్టపోతున్నాయి. ఈ కంపెనీలు రోజుకు మొత్తంగా రూ. 2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. తాజాగా తగ్గించిన రూ.10 ఎక్సైజ్ సుంకం ఈ నష్టాల్లో కొంత భాగాన్ని భర్తీ చేస్తుందని, దీనివల్ల సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గత నెల రోజుల్లోనే అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 122 డాలర్లకు (దాదాపు 75 శాతం పెరుగుదల) పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇంధన ధరలు 20 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగినా, భారత్‌లో మాత్రం ధరలను స్థిరంగా ఉంచామని పేర్కొంది. సామాన్య పౌరులను కాపాడేందుకే ప్రధాని మోదీ ప్రభుత్వ ఆదాయాన్ని వదులుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. ఇదే సమయంలో, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం కొత్తగా సుంకాన్ని విధించింది. అంతర్జాతీయంగా ధరలు పెరిగిన నేపథ్యంలో, ఎగుమతులను నిరుత్సాహపరిచి, దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రపంచ ఇంధన పరిస్థితిని నిశితంగా గమనిస్తూ, వినియోగదారులకు సరఫరా, ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది.

## నేపాల్ నూతన ప్రధానమంత్రికి భారత ప్రధాని మోదీ శుభాకాంక్షలు

ఢిల్లీ: నేపాల్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ ర్యాప్ గాయకుడు బాలెన్ షాకు (బాలేంద్ర షా) భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్' వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. "నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్ షాకు హృదయపూర్వక అభినందనలు. మీ నాయకత్వంపై నేపాల్ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ నియామకం నిదర్శనం. ఇరు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల కోసం భారత్-నేపాల్ స్నేహాన్ని, సహకారాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను" అని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం నేపాల్ నూతన ప్రధానిగా రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) పార్లమెంటరీ పార్టీ నేత బాలెన్ షా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 76(1) ప్రకారం బాలెన్ షాను ఆ పదవిలో నియమించినట్లు నేపాల్ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్‌పీ దాదాపు మూడింట రెండొంతుల మెజారిటీతో ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. సమావేశంలో బాలెన్ షాను తమ పార్లమెంటరీ పార్టీ నేతగా ఆర్ఎస్‌పీ ఎన్నుకుంది. దీంతో ఆయన దేశ 47వ ప్రధాని అయ్యేందుకు మార్గం సుగమమైంది. కేవలం 35 ఏళ్ల వయసున్న బాలెన్, నేపాల్ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కులైన ప్రధానులలో ఒకరిగా నిలిచారు. ఈ ఎన్నికల్లో గెలిచిన అధిక శాతం చట్టసభ సభ్యులు యువతరం వారే కావడం నేపాల్ రాజకీయాల్లో తరాల మార్పునకు సంకేతంగా నిలుస్తోంది. గత ఏడాది డిసెంబర్ 28న జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన బాలెన్, యువతలో విపరీతమైన ఆదరణ పొందారు. మార్చి 5న జరిగిన ఎన్నికల్లో, ఆర్ఎస్‌పీ ఆయనను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించి ప్రచారం చేయగా, 275 స్థానాలున్న ప్రతినిధుల సభలో 182 సీట్లు గెలుచుకుని సంచలనం సృష్టించింది. తూర్పు నేపాల్‌లోని ఝాపా-5 నియోజకవర్గంలో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీపై బాలెన్ షా భారీ మెజారిటీతో గెలుపొందారు. ఓలీకి 18,734 ఓట్లు రాగా, షాకు 68,348 ఓట్లు లభించాయి. 1991 తర్వాత నేపాల్ పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో ఒక అభ్యర్థికి లభించిన అత్యధిక ఓట్లు ఇవే కావడం విశేషం. బాలెన్ షా 2022లో ఖాట్మండు మేయర్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1990 ఏప్రిల్ 27న ఖాట్మండులో జన్మించిన ఆయన, భారత్‌లోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. తన హుషారైన ర్యాప్ గీతాలతో యువతలో పాప్యులారిటీ సంపాదించుకున్నారు.

## గుజరాత్‌లో క్షేత్రస్థాయి నుంచే అవినీతిని ఊడ్చేస్తాం

ఢిల్లీ: గుజరాత్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలోకి వస్తే క్షేత్రస్థాయి నుంచే అవినీతిని పూర్తిగా నిర్మూలిస్తామని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పటివరకు గుజరాత్ ప్రజలకు సరైన ప్రత్యామ్నాయం లేదని, ఇప్పుడు ఆప్ రూపంలో అది అందుబాటులోకి వచ్చిందని కేజ్రీవాల్ అన్నారు. "ఈసారి చీపురు (ఆప్ గుర్తు) ఉపయోగించి పాత రాజకీయ వ్యవస్థను ఊడ్చివేయాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఇంకా ఖరారు కాలేదు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కలిసి కేజ్రీవాల్ మూడు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్నారు. గురువారం సౌరాష్ట్ర ప్రాంతంలోని లాల్‌పూర్‌లో జరిగిన 'విజయ్ విశ్వాస్ సభ'లో ఆయన ప్రసంగించారు. పంజాబ్‌లో తమ ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు రూ. 1,000, ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని, గుజరాత్‌లోనూ వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో పంజాబ్‌లో కాంగ్రెస్, అకాలీదళ్-బీజేపీ కూటముల పాలనకు చరమగీతం పాడి ప్రజలు ఆప్‌కు 117 స్థానాలకు గాను 92 సీట్లు కట్టబెట్టారని గుర్తుచేశారు. అదేవిధంగా గుజరాత్‌లో రాబోయే పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గెలిచిన వెంటనే క్షేత్రస్థాయి నుంచి అవినీతిపై పోరాటం మొదలుపెడతామని పునరుద్ఘాటించారు.

## అమరావతిలో దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, దేశంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషనల్ హబ్) శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ, పక్కా ప్రణాళికతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు అమరావతిని తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయి. దీంతో రాజధాని ప్రాంతం సకల చదువుల కూడలిగా కొత్త శోభను సంతరించుకుంటోంది. ఇప్పటికే వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్-ఏపీ), ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అమృత యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ) వంటి సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ఈ సంస్థల విస్తరణకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఇటీవల నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలైన బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్ పిలానీ), ఎక్స్ఎల్ఆర్ఐ జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వంటి దిగ్గజాలు అమరావతిలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. దేశంలోనే తొలి 'ఏఐ ప్లస్' క్యాంపస్‌ను బిట్స్ పిలానీ ఇక్కడ నిర్మిస్తోంది. రూ.1,000 కోట్ల పెట్టుబడితో, 7,000 మంది విద్యార్థుల సామర్థ్యంతో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతోంది. అలాగే, జంషెడ్‌పూర్, ఢిల్లీ తర్వాత దేశంలో మూడో క్యాంపస్‌ను ఎక్స్ఎల్ఆర్ఐ అమరావతిలో ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం సీఆర్డీఏతో ఒప్పందం కూడా కుదిరింది. విశ్వవిద్యాలయాలతో పాటు పాఠశాల విద్యకు కూడా అమరావతిని కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్మయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం, డీఏవీ గ్రూప్ ఆధ్వర్యంలో రైతు విద్యాలయం సహా పలు అంతర్జాతీయ పాఠశాలలు తమ క్యాంపస్‌లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నాయి. విద్యాసంస్థల ఏర్పాటు కోసం ఏపీసీఆర్డీఏ ఇప్పటికే 18 సంస్థలకు 838 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. ఈ పరిణామాలతో అమరావతి భవిష్యత్తులో దేశ విద్యాపటంలో కీలక స్థానాన్ని అందుకోనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బతుకులు బుగ్గి

మొదటి పేజి తరువాయి

అంతలో ఉన్నట్టుండి పెద్ద శబ్దం.. మంటలు.. పొగ.. చేతనైన వాళ్లు అద్దాలు పగలగొట్టి కిందకి దూకేశారు. ఈలోపే అగ్నికీలలు చుట్టుముట్టాయి.. 14 నిండుప్రాణాలు బుగ్గయిపోయాయి!! తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరికి వెళ్తున్న హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు... మార్కాపురం శివారు రాయవరం వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి 14 మంది సజీవ దహనమయ్యారు. వీరిలో ఆరుగురు మహిళలు, ఐదు నెలల చిన్నారి ఉన్నాడు. డ్రైవర్ సహా 29 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన 14 మందిని ఒంగోలు జీజీహెచ్‌కి తరలించారు. వేకువజామున 5.40 గంటల సమయంలో ఈ ఘోరం చోటుచేసుకుంది.

రోడ్డు మూలమలుపులో మృత్యువు మాటేసింది. ఎదురుగా వస్తున్న టిప్పర్ మీదకు ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో బస్సు బ్యాటరీ పేలిపోయింది. వెరసి 14 జీవితాలు నిలువునా బుగ్గైపోయాయి. హరికృష్ణ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, తప్పిదాలే ఈ ఘోర ప్రమాదానికి కారణమయ్యాయని అగ్నిమాపక, పోలీసు శాఖలు కూడా ప్రాథమికంగా తేల్చాయి. ఘటనా స్థలంలో 'ఎస్' ఆకారంలో మలుపు ఉందని.. అలాంటిచోట అతివేగంగా బస్సు నడుపుతూ రాంగ్ లేన్‌లోకి వెళ్లిపోవటమే ప్రమాదానికి దారితీసిందని గుర్తించాయి. 'ట్రావెల్స్ బస్సు రాంగ్‌లేన్‌లో మితిమీరిన వేగంతో రావడంతో.. ఎదురుగా సరైన లేన్‌లోనే వస్తున్న టిప్పర్ డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు తన వాహనాన్ని కుడివైపు తిప్పాడు. దీంతో బస్సు వెళ్లి నేరుగా వెళ్లి టిప్పర్ డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టింది. అందులోని డీజిల్ బస్సుపైకి చిమ్మటం వల్ల మంటలు చెలరేగి క్షణాల్లో అంతటా వ్యాపించాయి' అని నిర్ధారించాయి. బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవటం, రోడ్డు మార్కింగ్‌లపైన అవగాహన కొరవడటం కూడా ప్రమాదానికి కారణలయ్యాలయని పేర్కొన్నాయి. బస్సులో వేగంగా మండే స్వభావం కలిగిన పదార్థాలు ఉండటం కూడా మంటల వ్యాప్తికి కారణమైందని తెలిపాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించాయి. స్టీరింగ్ స్టక్ కావడంతో వాహనాన్ని తాను నియంత్రించలేకపోయానని బస్సుడ్రైవర్ పోలీసు విచారణలో వెల్లడించారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే దుర్ఘటన జరిగి ఉంటుందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

మార్కాపురం జిల్లా..

అంబటి అనిల్ (27), లియో (5 నెలలు), పెదారికట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ఉప్పు రమాదేవి (50), లింగారెడ్డిపల్లి, కనిగిరి మండలం, దేవండ్ల రామయ్య (55), బీసీ కాలనీ, కనిగిరి పట్టణం, బండారు పద్మ (28), కనిగిరి పట్టణం, తమ్మిశెట్టి పిచ్చమ్మ (80), తమ్మిశెట్టి రుక్మిణి (26), చల్లగిరిగిల, కనిగిరి మండలం, పొదిలి మహేంద్ర (30) చౌడవరం, వెలిగండ్ల మండలం, నార్సింగి చైత్ర (6), నార్సింగి ప్రభావతి (36), ఉన్నగురవాయపాలెం, పొదిలి మండలం.

నెల్లూరు జిల్లా...

ముత్తంగి వెంకటేశ్వర్లు (45), దాసరిపల్లి, ఉదయగిరి మండలం, ఆత్మకూరు చిన్న (45), బొమ్మరాజుపల్లి, కలిగిరి మండలం , కత్తి జయరాములు (60), మంగళకట్ట, బుచ్చిరెడ్డిపాలెం మండలం, గుల్లపల్లి వెంకటేశ్వర్లు (29), గొట్టిగుండ్ల గ్రామం, కొండాపూర్ మండలం.

### బాలరాముడి నుదుటిపై

# 'సూర్య తిలకం'

మొదటి పేజి తరువాయి

ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా 'సూర్య తిలకం' నిలిచింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు నేరుగా ప్రసరించి, అద్భుతమైన తిలకంగా మారాయి. దాదాపు 4 నిమిషాల పాటు ఈ దివ్యమైన దృశ్యం ఆవిష్కృతమవ్వడంతో గర్భగుడి మొత్తం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ అద్భుత ఘట్టం వెనుక ఆధునిక విజ్ఞానశాస్త్రం ఉంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రత్యేకమైన అద్దాలు, కటకాల వ్యవస్థ ద్వారా సూర్యకిరణాలను ఆలయం పై అంతస్తు నుంచి నేరుగా గర్భగుడిలోని విగ్రహంపైకి మళ్లించారు. శ్రీరాముడు సూర్యవంశస్థుడు కావడంతో, ఆయన జన్మదినాన సాక్షాత్తు సూర్యభగవానుడే తిలకం దిద్దినట్లుగా భక్తులు ఈ ఘట్టాన్ని భావిస్తారు. ఈ అద్భుతాన్ని కనులారా వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయ అధికారులు నగరం అంతటా పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా బాలరాముడికి 56 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఈ ఏడాది వీఐపీ దర్శనాలను రద్దు చేసి, సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇవ్వడం విశేషం. ఈ సూర్య తిలకం వేడుక కేవలం ఆధ్యాత్మిక ఘట్టంగానే కాకుండా, భారత శాస్త్రవేత్తల సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

# భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలి

మొదటి పేజి తరువాయి

స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.

# "మేమిద్దరం పనులు చక్కబెట్టగల నాయకులం"

మొదటి పేజి తరువాయి

సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని ఈ పోస్ట్ ద్వారా అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. "భారత్‌తో మా అద్భుతమైన సంబంధం రాబోయే కాలంలో మరింత పటిష్ఠమవుతుంది. ప్రధాని మోదీ, నేను ఇద్దరం పనులు చక్కబెట్టేవాళ్లం. ఈ విషయం చాలా మందికి వర్తించదు" అని ట్రంప్ పేర్కొన్నట్లు అమెరికా రాయబార కార్యాలయం తమ పోస్టులో తెలిపింది. ఈ వారం ఆరంభంలో (మంగళవారం నాడు) ఇద్దరు నేతల మధ్య ఫోన్ సంభాషణ జరిగిన నేపథ్యంలో ఈ పోస్ట్ వెలువడటం గమనార్హం. ఆ ఫోన్ కాల్‌లో ప్రధానంగా ఇరాన్ సంక్షోభంపైనే చర్చ జరిగింది. ట్రంప్‌తో ఫోన్ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. పశ్చిమాసియా పరిస్థితులపై ఫలవంతమైన చర్చ జరిగింది. ఆ ప్రాంతంలో వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతిస్తుంది. ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధి మార్గం తెరిచి ఉండటం, సురక్షితంగా ఉండటం ప్రపంచమంతటికీ అత్యంత అవసరం. శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న ప్రయత్నాలపై నిరంతరం సంప్రదింపులు జరపాలని మేం అంగీకరించాం" అని మోదీ తెలిపారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలు, వారి మిత్రదేశాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ సంక్షోభం ప్రపంచ మార్కెట్లను, ముఖ్యంగా ఇంధన ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. గత కొన్నేళ్లుగా ట్రంప్, మోదీల మధ్య బలమైన రాజకీయ భాగస్వామ్యం కొనసాగుతోంది. వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక అంశాల్లో ఇరు దేశాల సహకారం గణనీయంగా పెరిగింది. తాజా సంక్షోభ పరిస్థితుల్లోనూ ప్రాంతీయ భద్రత కోసం కలిసి పనిచేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు.

# భగ్గుమంటున్న ఎండలు..

ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) పలు ప్రాంతాలకు వడగాలుల హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. విపత్తుల శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, కాకినాడ జిల్లాలోని జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లాలోని కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాలులు నమోదయ్యే అవకాశం ఉంది. వీటితో పాటు ఎన్టీఆర్ జిల్లాలో 7, విజయనగరంలో 4, ఏలూరులో 4, పార్వతీపురం మన్యంలో 3, అల్లూరి జిల్లాలో 3, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో రెండేసి చొప్పున, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఒక్కో మండలం చొప్పున మొత్తం 32 మండలాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. శనివారం (మార్చి 28) పరిస్థితి మరింత తీవ్రంగా ఉండవచ్చని, ఏకంగా 90 మండలాల్లో వడగాలులు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి వాడాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## సీఎస్ఆర్ నిధులపై ప్రత్యేక పాలసీ

హైదరాబాద్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సమీకరణతో పాటు వాటి సమర్థ వినియోగానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలను ప్రభుత్వం తరఫున అభినందించాలని సూచించారు. ప్రతి ఏడాది అత్యుత్తమ భాగస్వామ్యం చూపిన సంస్థల ప్రతినిధులను సత్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని, రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఈ అభినందన ఉత్సవాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో సీఎస్ఆర్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక కార్యాలయం ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సెల్ ద్వారా కార్పొరేట్ సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులో ఉన్న ప్రాజెక్టులు, సీఎస్ఆర్ ద్వారా చేపట్టదగిన కార్యక్రమాల వివరాలన్నింటిని సమన్వయం చేస్తారని సీఎం వివరించారు. సీఎస్ ఆర్ నిధులపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు.

ప్రత్యేక సీఎస్ఆర్ పోర్టల్‌కు రూపకల్పన

ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక తెలంగాణ సీఎస్ఆర్ పోర్టల్ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ పోర్టల్‌లో సీఎస్ఆర్ విరాళాలు అందించేందుకు, వివిధ విభాగాల పరిధిలో అమలు చేయదగిన ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. జాతీయ స్థాయిలో సీఎస్ఆర్ నిధుల్లో తెలంగాణకు కేవలం 3 శాతం వాటా మాత్రమే ఉందని అధికారులు నివేదించగా, రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు ఇతర ప్రాంతాల్లో సీఎస్ఆర్ ఖర్చు చేయడం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణకు మరిన్ని సీఎస్ఆర్ నిధులు రాబట్టేలా కొత్త పాలసీ రూపొందించాలని, కార్పొరేట్ సంస్థలను ఆకర్షించే చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రాజకీయాలకు బ్రేక్.. ఆటల బరిలోకి

## తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్: నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆటల బరిలోకి దిగనున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం 'లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్2026' నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభలో అధికారికంగా ప్రకటించారు. ఈ క్రీడల నిర్వహణ కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఛైర్మన్‌గా, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కో-ఛైర్మన్‌గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడంతో పాటు రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలతో పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఘనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు మరో 13 మంది సభ్యులను నియమించారు. గురువారం నాడు కమిటీ సభ్యులు సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3:30 గంటలకు ఎల్బీ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయని కమిటీ స్పష్టం చేసింది. అంతకుముందు మంత్రులు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి.. స్పీకర్‌ను కలిసి స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.

## వాణిజ్య సిలిండర్లపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ: వాణిజ్య, పారిశ్రామిక ఎల్పీజీ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరత నేపథ్యంలో కమర్షియల్ సిలిండర్ల కేటాయింపు కోటాను 50 శాతం నుంచి 70 శాతానికి పెంచుతూ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. దిగుమతులకు అంతరాయం ఏర్పడటంతో పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పెంపులో భాగంగా ఉక్కు, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కార్మిక ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇతర పరిశ్రమలకు కూడా ఈ రంగాలు మద్దతుగా నిలుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఉన్న 50 శాతం కేటాయింపులకు అదనంగా మరో 20 శాతం సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అయితే, ఈ అదనపు 20 శాతం కోటా పొందాలంటే వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు తప్పనిసరిగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల వద్ద నమోదు చేసుకోవడంతో పాటు తమ నగరాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థల వద్ద పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. ప్రత్యేక ఉష్ణప్రయోజనాల కోసం ఎల్పీజీని వాడే పరిశ్రమలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని కూడా ఉత్తర్వుల్లో వివరించారు. సిలిండర్ల పంపిణీ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు చూసుకుంటాయని తెలిపింది. ఇదిలా ఉంటే... హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే మరిన్ని భారతీయ ఎల్పీజీ నౌకలకు అనుమతి ఇచ్చేందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయమై భారత అధికారులు జరిపిన చర్చలు ఫలించడంతో త్వరలో గ్యాస్ సరఫరా సంక్షోభం తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

## అంతర్జాతీయ ఉద్రిక్తతలు.. భగ్గుమన్న బంగారం, వెండి ధరలు

ఢిల్లీ: అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గకపోవడంతో బంగారం, వెండి ధరలు ఇవాళ ఒక్కసారిగా భగ్గుమన్నాయి. సురక్షితమైన పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ పెరగడంతో రేట్లు ఆకాశాన్నంటాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 2.27శాతం పెరిగి, ఇంట్రాడేలో 10 గ్రాములకు రూ. 1,42,660 గరిష్ఠ స్థాయిని తాకింది. ఇది ఒకే రోజులో రూ. 3,167 పెరగడం గమనార్హం. ఆ తర్వాత కాస్త తగ్గి, రూ. 3,007 లాభంతో రూ. 1,42,500 వద్ద ట్రేడ్ అయింది. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. మే 5 సిల్వర్ ఫ్యూచర్స్ ధర 3.65శాతం మేర ఎగబాకి, కిలోకు రూ. 2,27,901 రికార్డు స్థాయిని నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి కిలో వెండి సుమారు రూ. 7,925 లాభంతో రూ. 2,27,799 వద్ద నిలిచింది. అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మదుపరులు ఈక్విటీల నుంచి పెట్టుబడులను బంగారం, వెండి వంటి సురక్షితమైన సాధనాల వైపు మళ్లిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో ఈ విలువైన లోహాల ధరలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 2 శాతానికి పైగా తగ్గి బ్యారెల్‌కు 100 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

## ఇరాన్‌పై దాడులను మరో 10 రోజులు నిలిపివేసిన అమెరికా

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలకు తాత్కాలికంగా తెరపడింది. ఇరాన్‌పై సైనిక దాడుల నిలిపివేతను మరో 10 రోజుల పాటు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ చేసిన అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఏప్రిల్ 6 వరకు ఆ దేశ ఇంధన, విద్యుత్ మౌలిక సదుపాయాలపై ఎలాంటి దాడులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు అద్భుతంగా ముందుకు సాగుతున్నాయని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. చర్చల్లో మంచి పురోగతి కనిపిస్తోందని, దీనిపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సానుకూల వాతావరణం నేపథ్యంలోనే దాడుల నిలిపివేతను పొడిగించినట్లు వివరించారు. గతంలో హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలంటూ ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేశారు. ఇప్పుడు ఆ గడువును మరో పది రోజులకు పెంచుతూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, ఇరాన్‌తో ఉద్రిక్తతల కారణంగా తన చైనా పర్యటనను మే 14, 15 తేదీలకు వాయిదా వేసుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ తన పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆయన ఆరోపించారు. తాజా పరిణామాలతో ఈ 10 రోజుల విరామం శాశ్వత కాల్పుల విరమణకు దారితీస్తుందో లేదోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

## గుజరాత్ తీరానికి 'జగ్ వసంత్'.. 42 వేల టన్నుల గ్యాస్‌తో రాక

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్‌కు మరో ఎల్పీజీ ట్యాంకర్ సురక్షితంగా చేరుకుంది. 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ తో శుక్రవారం గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వచ్చింది. హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ ఈ నౌక తన ప్రయాణ మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం. 'పైన్ గ్యాస్' అనే మరో ట్యాంకర్‌తో కలిసి ప్రయాణం ప్రారంభించిన 'జగ్ వసంత్'.. సంప్రదాయ మార్గానికి బదులుగా ఖేష్మ్-లారక్ ఛానెల్ ద్వారా హర్మూజ్ జలసంధిని దాటింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు తమను స్పష్టంగా భారతీయ నౌకలుగా గుర్తించేందుకు 'IND SHIP AND CREW', 'JGVASNTIND-SHIPINDCRW' వంటి సందేశాలను ప్రసారం చేశాయి. ఇరాన్ అధికారుల నుంచి ముందస్తు అనుమతితోనే ఈ నౌకలు ఇలా ప్రయాణించి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో భారత్‌కు సురక్షితంగా చేరుకున్న మూడో ఎల్పీజీ ట్యాంకర్ ఇది. ఇప్పటికే 'శివాలిక్', 'నందా దేవి' అనే మరో రెండు నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, వాడినార్ ఓడరేవులకు చేరుకున్నాయి. ఆ రెండు నౌకలు కలిపి 92,000 టన్నులకు పైగా ఎల్పీజీని తీసుకొచ్చాయి. 'జగ్ వసంత్' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటిందని నౌకాయాన మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ముందే వెల్లడించారు. ప్రస్తుతం కాండ్లా పోర్టుకు చేరిన ఈ నౌక నుంచి ఎల్పీజీ బదిలీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## రామయ్యని దర్శించుకున్న డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని 58 వ డివిజన్ బైపాస్ రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడినందు జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యి కళ్యాణ రామున్నీ, ఆంజనేయ స్వామిని దర్శించుకున్న యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్. వారివెంట ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా నాయకులు శెట్టి రంగారావు , కూచిపూడి శ్రీనివాసరావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు,గోడవర్తి శ్రీనివాసరావు 58 వ డివిజన్ భక్తులు పాల్గొన్నారు.

## పూజ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక 48వ డివిజన్ లో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా రాముల వారి కళ్యాణంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాముని స్ఫూర్తితో జీవితం పావనం అవ్వాలి కావలి దశరథ





శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . కావలి దశరథ మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు.ప్రతి మనసులో రాముడు నివసిస్తే ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది



## దేశ సేవే మానవ సేవ

### మానవ సేవే మాధవ సేవ

### -జవాన్ దశరథ్ సేవలకు ప్రశంసల వెల్లువ




ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: దేశ రక్షణలో సరిహద్దుల్లో కాపలా కాస్తూనే, అవసరంలో ఉన్న ప్రాణాలను కాపాడడంలో ముందుంటూ ఒక యువ సైనికుడు మానవత్వానికి నిదర్శనంగా నిలిచాడు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన భారత సైనికుడు బానోత్ దశరథ్ తన సేవా భావంతో మరోసారి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ప్రస్తుతం లేహ్‌లడాక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న దశరథ్, అక్కడి సోనం హాస్పిటల్‌లో ఒక మహిళకు అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరమని తెలుసుకున్న వెంటనే స్పందించారు. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, ఆసుపత్రి వర్గాలు రక్తదాత కోసం ఆత్రుతగా వెతుకుతున్న సమయంలో దశరథ్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా ముందుకు వచ్చారు.ఆసుపత్రికి చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో ఆ మహిళకు తక్షణ చికిత్స అందించి ప్రాణాలను కాపాడగలిగారు. తన విధుల్లో భాగంగా దేశాన్ని కాపాడడమే కాకుండా, మానవ సేవలోనూ ముందుండి తన గొప్ప మనసును చాటుకున్నారు.దశరథ్ చేసిన ఈ సేవను చూసి తోటి సైనికులు, ఉన్నతాధికారులు ప్రశంసలు కురిపించారు. సోనం హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది కూడా ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేశారు.ఇప్పటికే తన కర్తవ్యనిర్వహణలో ప్రతిభ చూపిన దశరథ్, గత జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా "బెస్ట్ సోల్జర్ అవార్డు" అందుకుని గౌరవం పొందారు. ఇప్పుడు మరోసారి మానవ సేవలో తన పాత్రను చాటుతూ "దేశ సేవే మానవ సేవ, మానవ సేవే మాధవ సేవ" అనే నానుడిని సార్థకం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా ప్రజలు, ముఖ్యంగా పొలంపల్లి గ్రామస్థులు, తమ గ్రామానికి చెందిన ఈ యువ సైనికుడిపై గర్వం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే సైనికుడు, అవసరమైనప్పుడు ప్రాణాలను కాపాడేందుకు కూడా ముందుంటాడని దశరథ్ చేసిన సేవ మరోసారి స్పష్టం చేసింది.

## శ్రీరాముని కళ్యాణం లో పాల్గొన్న కర్నాటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 41వ డివిజన్ లోని చెరువు బజార్ నందు శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాములస్వామి వార్ల" కళ్యాణ మహోత్సవం కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పాల్గొన్నారు. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కర్నాటి కి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజ తో పాటు వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని కళ్యాణ తంతు ను దెగ్గరగా ఉండి అన్ని ఏర్పాట్లు తో పూర్తి చేశారు.





# దేశ ప్రజలకు మరో బిగ్ షాక్

### ఏప్రిల్ 1 నుంచి పెరగనున్న మందుల ధరలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 1, 2026 నుండి దేశవ్యాప్తంగా సామాన్యులకు అత్యవసరమైన మందుల ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్, జ్వరాన్ని తగ్గించే మందులతో సహా సుమారు 1,000కు పైగా జీవన రక్షక ఔషధాల ధరల పెరుగుదలకు 'జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నిర్ణాయక అధికార సంస్థ' (ఎన్ పిపిఏ) పచ్చజెండా ఊపింది. ఈ ధరల సవరణ 'జాతీయ అత్యవసర మందుల జాబితా' (ఎన్ ఎల్ఈఎం) లో ఉన్న మందులకు మాత్రమే వర్తిస్తుంది.ఈ ధరల పెరుగుదల ప్రధానంగా టోకు ధరల సూచిక (డబ్ల్యూపిఐ) లో వచ్చిన మార్పుల ఆధారంగా జరుగుతుంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే 2025లో టోకు ధరల సూచిక 0.64956 శాతం మేర పెరిగింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, మందుల ధరలను కూడా దాదాపు 0.6 శాతం మేర పెంచడానికి అనుమతించింది. ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయాన్ని భర్తీ చేసుకోవడానికి వీలుగా ఏటా ఇలాంటి క్రమబద్ధమైన సర్దుబాట్లు చేయడం ఒక సాధారణ ప్రక్రియగా మారింది.ఈ నిర్ణయం వల్ల మనం నిత్యం వాడే అనేక సాధారణ మందుల ధరలు ప్రభావితం కానున్నాయి. ముఖ్యంగా జ్వరం, తలనొప్పి కోసం వాడే పారాసెటమాల్ వంటి మందులు ఖరీదైనవిగా మారుతాయి. వీటితో పాటు ఇన్ఫెక్షన్ల నివారణకు వాడే అజిత్రోమైసిన్, సిప్రోఫ్లోక్సాసిన్ వంటి యాంటీబయాటిక్స్, రక్తహీనతకు వాడే ఐరన్ మాత్రలు, విటమిన్, మినరల్ సప్లిమెంట్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. కోవిడ్-19 చికిత్సలో వాడే కొన్ని మందులు, స్టెరాయిడ్ల ధరలు కూడా స్వల్పంగా పెరగనున్నాయి.

### - ధరలు ఎందుకు పెరుగుతున్నాయ్

మందుల ధరలు పెరగడానికి ముడి పదార్థాల కొరత, వాటి ధరలు ఆకాశాన్నంటడమే ప్రధాన కారణమని ఫార్మా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతింది. దీనివల్ల మందుల తయారీకి అవసరమైన 'యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్' (ఏపిఐఎస్), లిక్విడ్స్ ధరలు 30 నుండి 35 శాతం వరకు పెరిగాయి. అలాగే ప్యాకేజింగ్ కోసం వాడే అల్యూమినియం ఫాయిల్, పీవీసీ, గ్లిజరిన్ ధరలు కూడా భారీగా పెరగడంతో, ఈ స్వల్ప ధరల పెంపు తమకు పెద్దగా ఊరటనివ్వదని కంపెనీలు భావిస్తున్నాయి.సామాన్యుల దృక్కోణంలో చూస్తే, ఈ ధరల పెంపు జేబుకు కొంత భారంగానే అనిపిస్తుంది. పెరుగుదల కేవలం 0.6 శాతమే అయినప్పటికీ, వేలాది మందుల మీద ఈ ప్రభావం పడటం వల్ల నెలవారీ మందుల ఖర్చు పెరుగుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ రోజూ మందులు వాడే మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అయితే, బ్రాండెడ్ మందుల కంటే జెనరిక్ మందులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయని, వినియోగదారులు వాటిని ఎంచుకోవడం ద్వారా కొంత మేర ఖర్చు తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.ప్రభుత్వం ఎన్‌పీపీఏ ద్వారా ధరలను నియంత్రిస్తూ, ప్రజలకు అత్యవసర మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూస్తోంది. ఒకవేళ ధరలను అస్సలు పెంచకపోతే, కంపెనీలు ఉత్పత్తిని నిలిపివేసే ప్రమాదం ఉంది, తద్వారా మార్కెట్లో మందుల కొరత ఏర్పడవచ్చు. ఈ సమస్య తలెత్తకుండా ఉండటానికే ప్రభుత్వం ఈ సమతుల్య నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చే ఈ మార్పులను పర్యవేక్షిస్తూ, సామాన్యులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశించవచ్చు.

## భారత్‌లో బయటపడ్డ రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబులు

### 80 ఏళ్ల నుంచి పేలకుండా ఉన్న బాంబులు

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ప్రస్తుతం ప్రపంచమంతా యుద్ధ వాతావరణంలో ఉంది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికాల మధ్య ఉన్న పరిస్థితులు అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా భారత్‌లో రెండో ప్రపంచ యుద్ధ సమయానికి చెందిన రెండు బాంబులు బయటపడ్డాయి.ఝార్ఖండ్ రాష్ట్రంలోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఉన్న బహరాగోరా ప్రాంతంలో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. స్వర్ణరేఖ నది ఒడ్డున ఇసుక తవ్వకాల సమయంలో భారీ ఇనుప వస్తువులు బయటపడ్డాయి. మొదట ఇవి సాధారణ స్క్రాప్ అనుకున్నారు. అయితే దగ్గరగా పరిశీలించగా అవి రెండో ప్రపంచ యుద్ధ కాలానికి చెందిన భారీ బాంబులని గుర్తించారు. ఒక్కో బాంబు సుమారు 227 కిలోల బరువు కలిగి ఉంది. దాదాపు 80 సంవత్సరాలుగా ఇసుకలో పాతుకుపోయి ఉన్నప్పటికీ అవి ఇంకా పేలని స్థితిలోనే ఉండటం అధికారులు ఆందోళనకు గురిచేసింది.ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. ప్రమాదం తలెత్తకుండా ప్రజలను దూరంగా తరలించారు. అనంతరం భారత సైన్యానికి చెందిన బాంబు నిర్వీర్య దళాన్ని అక్కడికి పిలిచారు. ప్రత్యేక జాగ్రత్తలతో సైనికులు ఆ రెండు బాంబులను పరిశీలించి సురక్షితంగా డిఫ్యూస్



(నిర్వీర్యం) చేశారు. నిపుణుల ప్రకారం ఆ బాంబులు పేలితే చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర నష్టం కలిగేది.బాంబులపై ఉన్న గుర్తులను పరిశీలించిన నిపుణులు వాటిని ఏఎన్ - ఎం64 మోడల్ గా గుర్తించారు. ఇవి అమెరికాలో తయారైన వైమానిక బాంబులు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో యుద్ధ విమానాల ద్వారా లక్ష్య ప్రాంతాలపై విసిరేలా వీటిని తయారు చేశారు. బాంబులపై " మేడ్ ఇన్ ఇండియా" అనే గుర్తులు కూడా కనిపించాయి. ఏదో కారణంతో అవి అప్పట్లో పేలకుండా నదిలో పడిపోయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ బాంబులు అక్కడికి ఎలా చేరాయనే ప్రశ్న ప్రస్తుతం అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. అధికారిక పత్రాలు ఇప్పటివరకు లభించకపోయినా ఒక అంచనా మాత్రం ఉంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా, బ్రిటన్ దేశాల విమానాలు భారత్ తూర్పు ప్రాంతాల్లోని ఎయిర్‌బేస్‌లను ఉపయోగించేవి. అక్కడి నుంచి బర్మా (ప్రస్తుత మయన్మార్), చైనా ప్రాంతాలకు వెళ్లేవి. ఆ సమయంలో ఏదైనా విమానం ప్రమాదానికి గురై ఉండవచ్చు లేదా సాంకేతిక లోపంతో బాంబులు పడిపోయి ఉండవచ్చు. కాలక్రమంలో అవి నది ఇసుకలో పాతుకుపోయి ఇప్పుడు బయటపడ్డాయి.1939 నుంచి 1945 వరకు సాగిన రెండో ప్రపంచ యుద్ధం మానవ చరిత్రలో అత్యంత విధ్వంసకరమైన యుద్ధంగా గుర్తింపు పొందింది. ఈ యుద్ధం ప్రధానంగా యూరప్, ఆసియా, ఆఫ్రికా, అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్ర ప్రాంతాల్లో జరిగింది. జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలు ఒకవైపు ఉండగా బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్ వంటి దేశాలు మరోవైపు పోరాడాయి. ఆసియా ప్రాంతంలో ముఖ్యంగా చైనా, ఫిలిప్పీన్స్, జపాన్, బర్మా ప్రాంతాలు యుద్ధ ప్రభావాన్ని తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆ సమయంలో భారత తూర్పు ప్రాంతాలు మిత్రదేశాల సైనిక కార్యకలాపాలకు ముఖ్య కేంద్రాలుగా పనిచేశాయి. అందుకే ఇప్పటికీ ఒడిశా, ఝార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాల అడవుల్లో అప్పటి యుద్ధానికి సంబంధించిన పేలని బాంబులు లేదా విమాన అవశేషాలు అప్పుడప్పుడు బయటపడుతుంటాయి.

## ఆధ్యాత్మిక శోభతో భాసిలుతున్న భద్రాద్రి దేవాలయం

### - ప్రత్యేకతల నిలయం శ్రీ రాముని మందిరం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: భారతదేశంలో పవిత్ర గోదావరినదీ తీరాన దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న ప్రసిద్ధ దివ్య క్షేత్రమైన భద్రాచలంలో గల శ్రీరామచంద్ర స్వామి వారి దేవాలయం ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకున్నదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఈ దేవాలయ విశేషాలను ఆయన " నేటి శుభోదయ" పత్రికా ప్రతినిధికి తెలియజేశారు. సాధారణంగా ఎక్కడైనా శ్రీ రాముని దేవాలయంలో ఉండే శ్రీరాముని విగ్రహం రెండు చేతులతో మానవరూపంను పోలి ఉంటుంది. కానీ భద్రాచలం దేవాలయంలో ఉండే శ్రీరాముని విగ్రహం నాలుగు చేతులతో శ్రీరామునిలా కుడి చేతిలో బాణమును, ఎడమ చేతిలో విల్లులు ధరించి అలాగే విష్ణువుగా అపసవ్యంగా కుడి చేతిలో శంఖువును ఎడమ చేతిలో చక్రమును ధరించి ఉంటుంది. భద్రుని కోరిక మేరకు వైకుంఠం నుండి విచ్చేసిన విష్ణుమూర్తి నాలుగు భుజములతో దర్శనం ఇవ్వడం వలన వైకుంఠ రామునిగా పిలువబడుచున్నాడు. అన్ని దేవాలయాలలో లక్ష్మణుడు రామునికి



కుడి వైపున ఉంటాడు. కానీ ఇక్కడ మాత్రం ఎడమవైపున ఉండటం విశేషం.17వ శతాబ్ద భక్తి పరంపరలో ప్రసిద్ధుడైన కంచర్ల గోపన్న (భక్త రామదాసు) గోల్కొండలోని చివరి సుల్తాన్ అబుల్ హసన్ కుతుబ్షా (తానిషా) పరిపాలనలో భద్రాచలం ప్రాంతానికి తహసీల్దారుగా పనిచేశాడు. పన్నులను వసూలు చేసి ఖజానాకు చెల్లించకుండా నిధులను దేవాలయ నిర్మాణానికి వినియోగించాడనే ఆరోపణలతో గోపన్నకు జైలు శిక్ష విధించారు. 12 సంవత్సరాలు కారాగారంలో గడిపిన కాలంలో రామదాసు అనేక భక్తి కీర్తనలు రచించారు. ఇవి ఇప్పటికీ ఆలపించబడుతున్నాయి. ఈ దేవాలయంలో వైష్ణవ సంప్రదాయంలోని పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని పాటిస్తారు. కంచర్ల గోపన్నను కారాగారం నుండి విడుదల చేసిన అనంతరం గోల్కొండ సుల్తాన్ అబుల్ హసన్ కుతుబ్షా (తానిషా) ఆలయంలో జరిగే శ్రీ సీతారామ కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు కానుకలుగా పంపే సంప్రదాయాన్ని ప్రారంభించారు. ఈ సాంప్రదాయం కుతుబ్షాహీ పాలనాకాలం నుంచి నేటికినీ ప్రభుత్వాలచే కొనసాగించబడుతున్నది. శ్రీ సీతారామ కళ్యాణం కార్యక్రమంలో ఉపయోగించే మంగళసూత్రం మూడు బంగారు బిళ్ళలతో రూపొందించబడింది. ఒక బిళ్ళ రాముని తండ్రి దశరథ మహారాజు, రెండవది సీతాదేవి తండ్రి జనక మహారాజు, మూడవ బిళ్ళ గోపన్నకు చెందినది. భక్త రామదాసు సీతను తన కుమార్తెగా భావించారు. ఈ మూడు బిళ్ళల మంగళసూత్రం భద్రాచలంలో మాత్రమే లభ్యమై నేటికీ అదే సాంప్రదాయంలో ఉపయోగించబడుతోంది.

## ధర్మరెడ్డిపల్లిలో కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం



గజ్వేల్ గజ్వేల్ నియోజకవర్గం 27 శుక్రవారం మార్చి 2026 : నేటిశుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం ధర్మరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. లోక కళ్యాణం కోసం శ్రీరామచంద్రుడు, సీతాదేవిల వివాహ వేడుకను గ్రామస్తులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన అర్చకులు, శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం జరుగుతుండగా భక్తులు జయజయధ్వానాలతో పులకించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు గ్రామ సర్పంచ్ కాసమొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడం గ్రామ ప్రజల అదృష్టమని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఈ వేడుకను నిర్వహించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ధర్మరెడ్డిపల్లి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



నేరెడ్ మెట్, మార్చి 27:వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందు శ్రీ సీతారాముల ఎదుర్కోల ఉత్సవం జరిగింది. రామచంద్రుని శ్రీమతి శ్రీ సొన్నటి ఇందిర రామనరసింహులు గృహం నుండి, సీతమ్మ వారిని శ్రీమతి శ్రీ జరిపిటీ అంజలిదేవి ఆంజనేయులు గృహంనుండి దేవాలయానికి ఎదుర్కొనివచ్చారు. ఈ కళ్యాణం ఆదర్శ దంపతుల అనుబంధానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పండితులు పేర్కొన్నారు. వేడిని తట్టుకోవడానికి భక్తులకు మజ్జిగ, కళ్యాణానంతరం వడపప్పు, పానకం, లడ్డు ప్రసాదాన్ని అందించారు. లడ్డు ప్రసాదానికి చల్లా కృష్ణమూర్తి, ఇందిర దంపతులు ద్రవ్యాన్ని సమర్పించారు. అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు 1200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించారు.

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి దృశలువతో సన్మానం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసంఘటిత కార్మిక ఉద్యోగ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



ఈరోజు ప్రకాశం జిల్లా దానకొండ మండల కేంద్రం లో కే కే సి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు దర్శి నియోజక వర్గం సమన్వయ కర్త కైపు వెంకట కృష్ణ రెడ్డి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిచారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని ఆహ్వానించడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని దృశలువతో సన్మానం కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణ రెడ్డి గారు సన్మానం చేశారు.ఈ క్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు సతీష్ మరియు దానకొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవనంలో సీతారాముల కళ్యాణం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మార్చి 27:గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవనంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు. నిర్వహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మాణిక్యమ్మగూడా లో కన్నుల పండుగలా ఘనంగా

# సీతారాముల కళ్యాణం

**ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించిన గ్రామ సర్పంచ్ జెన్న పల్లి పద్మకృష్ణ**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కనుల పండుగలా వైభవంగా జరిగిందని అన్నారు యొక్క కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ, ఉప్పసర్పంచ్ డి దయాకర్ రెడ్డి. గ్రామ వార్డ్ సభ్యులు,మాజీ సర్పంచు లు. ఉప్పసర్పంచ్ లు. గ్రామ పెద్దలు.నాయకులు. మహిళా తల్లులు గతామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అలాగే అన్నదాన ప్రభువు జి . మల్లికార్జున్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అన్ని సంఘాల నాయకులు. అన్ని గుడుల చేర్మెన్ లు పాల్గొన్నారు

# రామ భక్తుల సేవలో త్రివేణి



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: శ్రీరామ జయ రామ జయ జయరామ, గత పుష్కర కాలంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థలు భక్తుల దాహార్తిని తీర్చడం కోసం తమ వంతు కృషి చేస్తున్నాయి. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రామభక్తులకు సేవ చేయడం సాక్షాత్తు శ్రీరాముడికి సేవ చేయడం గానే మేమందరం భావిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల కోసం భద్రాచలం బస్టాండ్లో డిపో ఆర్ఎంఓ సరిరామ్, ఎస్సై నవిత చేతుల మీదుగా ప్రారంభించిన మజ్జిగ, మంచినీటి ప్యాకెట్ల వితరణ కేంద్రం ద్వారా యాత్రికుల దాహం తీర్చే ప్రయత్నం జరుగుతుంది. అలాగే రామాలయం దగ్గరలో ప్రారంభించబడిన కేంద్రంలోనూ మజ్జిగ మరియు మంచినీటి ప్యాకెట్లు వితరణ జరిగింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 50 వేల మజ్జిగ ప్యాకెట్లు, 50 వేల మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉడతా భక్తిగా భక్తులకు సేవ చేసుకోవడం ఆ శ్రీరామచంద్రుడు తమకు ఇచ్చిన ఓ చిరు అవకాశం గా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని శ్రీరాముని సేవలో తరించారు.

## కల్వకోల్ గ్రామంలో సీతారాముల కళ్యాణంలో

# పాల్గొన్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో సీతారాముల కల్యాణ ఉత్సవం వైభోగంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాములు మా గ్రామ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు సాయిని జెపాల్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు కాసాని ఆనంద్ గౌడ్ పెండాల్ నరసింహ చెన్నయ్య వెంకటేష్ రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి వేడుకలు సందర్బంగా

**ఆనంద్‌బాగ్ ఆలయంలో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు**



మల్కాజిగిరి, మార్చి 27:శ్రీరామనవమి సందర్భంగా ఆనంద్‌బాగ్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలకు శాంతి, సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బి.కే. శ్రీనివాస్, గుండా నిరంజన్, జి.ఎన్.వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సిరిగిరి రాజు, సనాది శంకర్, కన్నా, కుమార్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆనంద్‌బాగ్ క్యాంప్ కార్యాలయానికి నూతన ఇంచార్జి గా

**సిరిగిరి నర్సింగ్‌రావుకు బాధ్యతలు అప్పగించిన మైనంపల్లి**



మల్కాజిగిరి, మార్చి 27:ఆనంద్‌బాగ్ క్యాంప్ కార్యాలయ ఇంచార్జిగా సీనియర్ నాయకుడు సిరిగిరి నర్సింగ్‌రావుకు బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం అధికారికంగా అప్పగించారు.ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నర్సింగ్‌రావుకు సూచించారు. ఆయన నాయకత్వంలో కార్యాలయ కార్యకలాపాలు మరింత చురుకుగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సిరిగిరి నర్సింగ్‌రావుకు సహాయకులుగా పార్థసారథి, రాందాస్, సంతోష్‌లు అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిరిగిరి నర్సింగ్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.



# ఘనంగా మల్కాజ్గిరిలో శ్రీరామనవమి వేడుకలు

**పలు దేవాలయాల్లో సీతారాముల కళ్యాణాల్లో పాల్గొన్న నిరుగొండ జగదీష్ గౌడ్, మంజుల గౌడ్**



మల్కాజిగిరి, మార్చి 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజ్గిరి డివిజన్‌లో పలు దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, నిరుగొండ మంజుల గౌడ్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.కన్యకా పరమేశ్వరి దేవాలయం, ఓల్డ్ నేరేడ్మెట్ హరిజన్ బస్తీ, జైన్స్ బాలాజీ అపార్ట్మెంట్స్, శిరిడి సాయి నగర్ కాలనీ, విష్ణుపురి ఎక్స్టెన్షన్ కాలనీ, ఓల్డ్ మల్కాజ్గిరి రామ్ మందిర్, సర్దార్ పటేల్ నగర్, కేశవ్ నగర్ ప్రాంతాల్లో జరిగిన కళ్యాణాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నవీన్‌తో పాటు వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని జగదీష్ గౌడ్, మంజుల గౌడ్‌లను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి వంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# అమీర్పేట గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సిహెచ్ యాదయ్య



**మహేశ్వరం మార్కెట్ కమిటీ**

**వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పాల్గొన్నారు అనంతరం యాదయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలతోపాటు నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలందరిపై ఆ సీతారాముల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహేశ్వరం సిహెచ్ యాదయ్య తెలియజేశారు

## ఓ-సిటీతో విడదీయలేని అనుబంధం.. శ్రీరామ నవమి వేడుకల్లో

**హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



వరంగల్ ప్రతినిధి : మార్చి 27 నేటి శుభోదయ:ఓ-సిటీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామనీ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఓ-సిటీలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ.. ఓ-సిటీతో తనకు ఎంతో కాలంగా ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేశారు. కాలనీవాసుల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, కుడా చైర్మన్ హోదాలో ఓ-సిటీని వరంగల్ నగరంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ కాలనీగా మార్చే బాధ్యతను తాను తీసుకున్నట్లు వెల్లడించారు. ఇటీవలే ఇక్కడ నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి డివిజన్, ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమని, ఓ-సిటీ సంక్షేమ సంఘం చేస్తున్న కృషికి కుడా తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యయంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు.....**



మల్కాజ్గిరి, మార్చి 27:శ్రీరామనవమి సందర్భంగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ కుమార్ అభ్యయంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సౌభాగ్యం, శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బి.కే. శ్రీనివాస్, గుండా నిరంజన్, జి.ఎన్.వి సతీష్ కుమార్, బాబు సత్యనారాయణ, పిట్టల శ్రీనివాస్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సిరిగిరి రాజు, ములుగు శ్రీనివాస్, అరుణ్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవం పాల్గొన్న కేఎల్ఆర్ & డిబిఆర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 27:) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ శ్రీ రామాలయం మరియు రామకృష్ణ పురం రామకృష్ణ పురం డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కె ఎల్ ఆర్ ) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు&టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ( డి బి ఆర్ ) పాల్గొన్నారుఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణ తంతును దగ్గరుండి తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ధర్మానికి ప్రతిరూపం శ్రీరామచంద్రుడని, లోక కళ్యాణం కోసం జరిగిన ఈ సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగడం సంతోషకరమని పేర్కొన్నారు. రామరాజ్యం అనేది సుపరిపాలనకు శాశ్వత నమూనా అని, శ్రీరాముని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ లితలాటి రమేష్ నేత యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, లింగస్వామి గౌడ్,చిక్కుళ్ళ శివ ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, జంగారెడ్డి,శ్రీనివాస్, భాస్కర్,రంజిత్ మరియు తదితరులు పాల్గొన్నారు....



## నేరేడ్మెట్‌లో వినాయక సాయిబాబా

# ఆలయ నూతన మండపం ప్రారంభం

**ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి సమాజానికి దోహదం: మైనంపల్లి హనుమంతరావు**



నేరేడ్ మెట్ , మార్చి 27:నేరేడ్మెట్ పరిధిలోని వినాయక సాయిబాబా దేవాలయంలో నూతనంగా నిర్మించిన మండపాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రధాన రహదారిపై ఉన్న ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేసిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు డి. లక్ష్మీనారాయణరెడ్డి, కార్యదర్శి సుబ్బారాయుడు, వేలు, ఈశ్వర్, రాజేంద్ర గౌడ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అరెపల్లిలో ఘోర ప్రమాదం: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం



వరంగల్ ప్రతినిధి : మార్చి 27 నేటి శుభోదయ:గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఆరెపల్లి ఎస్బీఐ బ్యాంకు సమీపంలో జాతీయ రహదారి (ఎన్ హెచ్163) పై శుక్రవారం ఉదయం ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు వాహనదారుడు తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే ఆగ్రహించిన స్థానికులు బస్సును అడ్డుకుని రోడ్డుపై నిలిపివేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వరంగల్‌లో రిజిస్ట్రేషన్ ఆఫీసులకు పని వేళలు పొడిగింపు



వరంగల్ ప్రతినిధి : మార్చి 27 నేటి శుభోదయ:రాష్ట్రంలో ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గరపడుతున్న వేళ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భారీ రద్దీ నెలకొనడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు సజావుగా సాగేందుకు పని వేళలను తాత్కాలికంగా పొడిగించింది.మార్చి 28, 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు పనిచేయనున్నాయి.ఈ నిర్ణయం వల్ల ప్రజలకు వేగంగా సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్ ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, సిబ్బందికి ప్రత్యేక సూచనలు కూడా ఇచ్చారు

## సీతా రామ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కూరపాటి ప్రదీప్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ట్రంక్ రోడ్ శ్రీ సీతా రామ భక్త బృందం ఆధ్వర్యంలో గత 14ఏళ్లుగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం కనుల పండగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా భక్తుల సందోహంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు . డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపలకు పాత్రులు అయ్యారు . అనంతరం శాలవతో సత్కరించారు . మంగళ తోరణాలతో అలంకరించి స్వామి వారి విగ్రహాలను , ముత్యాల తలంబ్రాలు , పట్టు వస్త్రాలు , మంగళ సూత్రాలు కల్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు . ఆ తర్వాత కళ్యాణం ప్రారంభమైంది . పానకం వితరణ , జీలకర్ర బెల్లం సమర్పించుట , మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ , సాయంకాల పూజ , పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి , డాక్టర్ వీరేంద్ర చిట్టి , డాక్టర్ నాగేశ్వరరావు , పొన్నూరు లక్ష్మణరావు , వేముల వెంకట శ్రీనివాస్ , దాచేపల్లి గురుప్రసాద్ , బోజెడ్ల రామ్మోహన్రావు , చరణ్ కుమార్ , పసుమర్తి శ్రీనివాస్ , కనమర్లపూడి శ్రీరాములు , మర్రి రాజేష్ , శ్రీరంగం రామమూర్తి తదితరులు పాల్గొన్నారు



# వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండాల కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఖమ్మంనగరంలో వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.దీనిలో భాగంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గుంటు మల్లన్న స్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన మండపంతోపాటు నగరం లోని పలు మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు అందజేసిన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ స్వామివారు తన చల్లని చూపులు ప్రజలందరి పై ప్రసరింప జేయాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చిరుమామిళ్ళ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ హైట్స్ లో శ్రీరామ నవమి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల సహకార నగర్ లో గల ప్రసాద్ హైట్స్ లో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో తో పాటు ఈ ఏటా కూడా ఘనంగా ఏర్పాట్లు చేసి నిర్వహించారు. శ్రీరాముని కళ్యాణం అనంతరం భక్తులు తీర్థప్రసాదలని స్వీకరించారు. ఈ కార్యక్రమం ప్రసాద్ హైట్స్ కార్యవర్గ సభ్యులైన అనిల్, సతీష్, బోడెపూడి వెంకటేశ్వర్లు, శేషగిరిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



# అంగ రంగ వైభవంగా సీత రాముల కళ్యాణం

**-దాసరి కమిటీ ఆధ్వర్యంలో**

**-చిన్న రామాలయంలో ఆధ్యాత్మిక శోభ**



ఏన్కూర్, (ఎమ్మెస్ గోపాలరావు, నేటి శుభోదయ ప్రతినిధి)::ఏన్కూరు మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని దాసరి కాలనీకి చెందిన చిన్న రామాలయంలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నము లో సీతారాముల కళ్యాణం శాస్త్ర యుక్తంగా కళ్యాణం ఘట్టాన్ని అర్చకులు పూర్తి చేశారు. అర్చకులు శ్రీరాముని విశిష్టతను ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేశారు. శ్రీరామ నామస్మరణతో చిన్న రామాలయం, దాసరి వీధి అంతా మారు మోగిపోయింది. .పీటల మీద కూర్చున్న దంపతులు పట్టు వస్త్రాలను ధరించి రామాలయానికి చేరుకుని స్వామివారికి కళ్యాణాన్ని నిర్వహించారు. దాసరి కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున చిన్న రామాలయానికి తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ సాగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కమిటీ సభ్యులు ,భక్తులు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బోరంచ గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినాన్ని గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు, భజనలు,రాముని కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు సక్రమంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప,గ్రామ పెద్దలు మూన్నూర్ విఠల్, ఇతర గ్రామ పెద్దలు, మహిళలు, యువత, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తూ శ్రీరాముని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామస్తులంతా ఐక్యంగా కలిసి పండుగను జరుపుకోవడం ఆనందదాయకంగా మారింది. ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

## టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ రామ నవమి సందర్భం గా శుక్రవారం విడిఓస్ కాలనీ లోని టి ఎన్ జి ఓస్ ఫంక్షన్ హాల్ నందు శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవ వేడుక అత్యంత వైభవంగా భరత్ ఆచార్యుల బృందం నిర్వహించారు. విడిఓస్ కాలనీ, బ్యాంకు కాలనీ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సుమారు 7000 ల మంది భక్తుల కు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటుపల్లి శ్రీనివాస్ రావు, చెరుకూరి రమేష్, ఏపూరి మధుసూదన్, వెంకటేశ్వర రావు, భవనాశి కేశవరావు, పాపారావు, మురళి, సాదినేని శ్రీనివాస్, మిక్కిలినేని శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో

### శ్రీ రామనవమిశ్రీ సీతారాముల కళ్యాణం.



సంగారెడ్డి మార్చ్ 27 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి లోని రామ్ నగర్ కాలనీలో ఉన్న రామ్ మందిర్ లో జగ్గారెడ్డి కుటుంబ ఆధ్వర్యంలో రంగ పేట పీఠాధిపతులు పూజ్య శ్రీ మాదవనంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణ లో జ్యోతిర్వాస్తు విద్యా పీఠం పీఠాధిపతి శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణంజగ్గారెడ్డి , ఆయన మిత్రులు మరియు రామ్ మందిర్ యువసేన, రామ్ మందిర్ ఆలయ కమిటీ పెద్దల సహకారం తో శ్రీ రామ సీతారాముల కోసం ప్రత్యేకంగా 2.50 కోట్ల రూపాయలు విలువైన బంగారు వెండి ఆభరణాలు సీతారాముల వారికి 2 కిలోల 250 గ్రాముల బంగారం తో కర్ణభరనాలతో కూడిన




కిరీటాలు, కంటాభరణాలు, వడ్డానాలు, పద్మ పాదాలు, ధనస్సు,బాణం, యజ్ఞోపవేతం, నయనాలు , తిలకాలు, ముక్కు పోగు, శంకు చక్రాలు, అమ్మవారికి మంగళ సూత్రం , అమ్మవారికి కమల హస్తం, శ్రీ రాముల వారికి శరం తో కూడిన హస్తం 10 కిలోల వెండి తో ఆదిశేషుడు, వెండి కల్యాణ పీటరామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో ఆభరణాలకు ప్రత్యేక పూజలుపూజల అనంతరం ఆభరణాల తో రామ్ మందిర్ వరకు ఆభరణాల ఊరేగింపుఊరేగింపు అనంతరం శ్రీ సీతారాముల వారికి బంగారు ఆభరణాల సమర్పణ, అలంకరణ

## నారాయణఖేడ్‌లో రక్తదానం మహాదానం

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం సంగారెడ్డి జిల్లా: వ్యాప్తంగా రక్త నిల్వలు కొరత ఏర్పడిన నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి దాతకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులు,మ్యాన్స్ క్లబ్ టీమ్ మరియు ఆసుపత్రి సిబ్బందిని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు.ఈ శిబిరంలో మొత్తం 52 మంది దాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సాయి సంగమేశ్వర,లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజ్ కుమార్, చంద్రశేఖర్ ఆచార్య,వెంకట్ రావు, ముత్యాల మహేష్ కుమార్(ఉపాధ్యాయుడు), ఆసుపత్రికి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, తదితరులు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## బెక్కెం గ్రామం నెల బిల్క్ లో సీతారాముల కళ్యాణోత్సవం

### గ్రామ సర్పంచ్ బొందిలి కమలాభాయ్ కమల్ సింగ్

### పట్టువస్త్రాలు సమర్పించిన బొందిలి ధారాసింగ్ దంపతులు



వనపర్తి జిల్లాచిన్నంబావి మండలంనేటి శుభోదయ :వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామం (నేల బిల్కులో ) చారిత్రాత్మక పుణ్య క్షేత్రం అని పిలువబడే శ్రీరాముల వారి టెంపుల్ లో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. లోక కల్యాణం కోసం జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో బెక్కెం గ్రామ సర్పంచ్ బొందిలి కమల భాయ్ కమల్ సింగ్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బొందిలి ధారాసింగ్ దంపతులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బొందిలి కమల భాయ్ కమల్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహోత్తరమైన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దంపతులతో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్ దంపతులు ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం బొందిలి ధారాసింగ్ స్వామి వారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి గ్రామంలోని ప్రజలు మరియు వారి యొక్క బంధుమిత్రులు భక్తులు భారీగా తరలివచ్చారు. జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొందిలి కమల బాయ్ కమల్ సింగ్ దంపతులు, శశిధర్, వెంకట్ రామిరెడ్డి, రాము వార్డు మెంబర్, బత్తిని కృష్ణారెడ్డి, సందు కృష్ణ రెడ్డి ,నారాయణ, భాస్కర్ రెడ్డికృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, బల్ రెడ్డి, కాంతయ్య, స్వామి, నారాయణ, భాస్కర్, నవీన్ సింగ్, హరికాంత్, మరియు వారి కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### జైశ్రీరామ్ రామనామ జపంతో హోరెత్తిన దేవాలయాలు

### కళ్యాణం తిలకించేందుకు పోటెత్తిన భక్తులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల్లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. తెల్లవారుజామున సుప్రభాత సేవ అర్చనలతో స్వస్తిశ్రీ వ్యవహారిక చాంద్రమానైన శ్రీ హరాభవ నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ నవమి పునర్వసు నక్షత్ర యుక్త అభ్జిత్ లగ్న శుభ ముహూర్తమున అర్చక స్వాములు శాస్త్రవేత్తంగా సీతారామచంద్రుని శ్రీ సీతాదేవితో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు ఎండోమెంట్ ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ గోవులను ఎద్దులను గొర్రెలను దేవాలయం ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు. వైరా పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, శాంతినగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం, శ్రీ మహాలక్ష్మ వారి దేవాలయం, సాయి నగర్ లోని శిరిడి సాయిబాబా మందిరం, బ్రాహ్మణపల్లి కోదండ రామాలయం మందిరం, ఇందిరమ్మ కాలనీ కోదండ రామస్వామి మందిరంలో, వైరాలోని కూరగాయల మార్కెట్ లో అలుగుల వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో, మున్సిపాలిటీ వార్డుల్లో మండపాల్లో, మండలంలోని విప్పలమడక, రెబ్బవరం, పాలడుగు, తాటిపూడి, గొల్లపూడి, గొల్లిన పహాడ్ సోమవారం స్నానాల లక్ష్మీపురం, అష్టగుర్తి, ముసలమడుగు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో కన్నుల పండుగ అర్చకులు కళ్యాణ నిర్వహించారు. వైరా లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ ఆరుట్ల సోదర త్రయం గొబ్బూరి రాఘవాచార్యులు, శ్రీమాన్ కంచర్ల సత్యనారాయణ చార్యులు మంత్రోచ్చారణ నడుమ భాజ భజంత్రీల సందడిలో రాములోరి కళ్యాణం కమనీయంగా ఘనంగా జరిగింది. శ్రీ రామా జై రామా జై జై రామ అంటూ భక్తులు శ్రీ రామ నామస్మరణంతో ఎటు చూసినా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామ జపంతో భక్తజనం పులకించింది శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో 15 మంది దంపతులు తో పాటుగా మిట్టపల్లి నాగేశ్వర రావు అనురాధ దంపతులు, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నంబూరి రామారావు శ్రీదేవి దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణం నిర్వహించారు. కోదండ రామాలయంలో స్వచ్ఛంద సంస్థలు వైష్ణవి ఫుడ్స్ మంచినీటి సౌకర్యం మజ్జిగ ప్యాకెట్లను అందించారు. భక్తులకు ప్రసాదాలను వాటర్ ప్యాకెట్లను కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఆశాజ్యోతి దంపతులు అందించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వనమా సూరి అందించారు. మండలంలోని పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మండలంలోని అన్ని దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైరాలోని శిరిడి సాయిబా దేవాలయాల్లో పానకం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. వైరాలో శిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని ఐదవ వార్డ్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి ప్రారంభించారు. వివిధ మండపాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవం లో జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఉండ్రు శ్యామ్ బాబు, చెరుకూరు శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, తోటకూర శ్రీకాంత్, కిషన్ రాయి, మిట్టపల్లి శివ నాగభూషణం, మిట్టపల్లి వెంకటరమణ, దార్ణరాజ శేఖర్, మిట్టపల్లి మహాలక్ష్మి, జగన్, రాయల అన్నపూర్ణ, నూకల అన్నపూర్ణ, రాయల రోజా, లోకా రమాదేవి, రాయపుడి నారాయణరావు, ఉష, రాయపూడి రజిని, సుగ్గల మాధవి, రంగా వాసవి సత్యనారాయణ, మాదినేని లక్ష్మణరావు, నాగరాణి, అనుమోలు భాస్కరరావు, నూకల శ్రీనివాస్ రావు, నూకల ప్రసాదరావు, నంబూరు శ్రీనివాసరావు, కొల్లా రాంబాబు, మిట్టపల్లి కిరణ్ కుమార్, గజ్జల కృష్ణ, గజ్జల మణి, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి మంజుల, కొప్పురావురి శబరినాథ్, కొదుమూరు రవి, కొదుమూరు భాగ్యలక్ష్మి, మిట్టపల్లి సుధారాణి, సాయిబాబా మందిర్ కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె సుబ్బారావు, లగడపాటి బోస్, నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# పలుచోట్ల శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- నేలకొండపల్లి భక్త రామదాసు ధ్యాన మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరై, పలుచోట్ల అన్నదానం కార్యక్రమాలు ప్రారంభించిన రామ సహాయం
- పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, తదితర నాయకులు



ఖమ్మం,నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో శ్రీనగర్ కాలనీ 7, 18 డివిజన్లలో, సాయి గణేష్ నగర్‌లలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి హాజరై పూజల్లో పాల్గొన్నారు. నేలకొండపల్లిలోని ప్రసిద్ధ భక్త రామదాసు ధ్యాన మందిరంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని సీతారాములకు మంగళ హారతులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎంపీ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. పిల్లలు, మహిళలు, వృద్ధులతో మమేకమై వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు, నాచేపల్లి, మంగాపురం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని, అన్నదానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

### - రెండు కుటుంబాలకు ఎంపీ పరామర్శ

నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావుకు ఇటీవల మోకాలి ఆపరేషన్ జరగగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకా శ్రీనాథ్ తండ్రి వాకా రంగయ్య ఇటీవల మరణించగా ఎంపీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, కార్పొరేటర్ నీరజ, కౌన్సిలర్ వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల ఎసీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, టీపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, విప్లవ్, ఎనగండ్ల నాగేశ్వరరావు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అయోధ్య, నాగ ప్రసాద్, పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణం అత్యంత పవిత్రమైన,కమనీయమైన ఆధ్యాత్మిక వేడుక

### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.

### సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.



రాజేంద్రనగర్,మార్చి27(నేటి శుభోదయ):సీతారాముల కళ్యాణం సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన,కమనీయమైన ఆధ్యాత్మిక వేడుకని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు.శుక్రవారం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విచ్చేసి తిలకించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..సీతారాముల కళ్యాణం కేవలం ఇద్దరు వ్యక్తుల పెళ్లి కాదని,లోక కళ్యాణార్థం జరిగే ఒక దివ్య లీలని,సుఖదుఃఖాలలో,అడవిలోనైనా,రాజభవనంలోనైనా కలిసుండే ఆదర్శవంతమైన బంధం వీరిదన్నారు.సీతారాముల కళ్యాణం కళ్లారా చూడటం కన్నుల పండుగని రాకేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మోర్చా కిసాన్ ప్రధాన కార్యదర్శి నాన్న వాళ్ళ కుమార్ యాదవ్,వంశి యాదవ్,కుమార్ యాదవ్,శ్రీధర్,ప్రవీణ్ యాదవ్,వీరేష్,జైహింద్ యాదవ్,శ్రీకాంత్,ప్రకాష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా రాములోరి కళ్యాణం



దమ్మపేట ప్రతినిధి, నేటి శుభోదయం:దమ్మపేట మండల కేంద్రంలోని బాలాజీ సెంటర్‌లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం వేదమంత్రాల నడుమ కనుల పండుగలా జరిగింది. బ్రహ్మశ్రీ కామవరపు విజయ మారుతీ శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ కళ్యాణ క్రతువుభక్తులనుఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.కళ్యాణ మహోత్సవంలో గాదం శెట్టి రాజు-రాణి, దారా శివాజీ-ఝాన్సీ , జల్లిపల్లి నాగపండు-వైష్ణవి తదితరులు తంతులో పాల్గొన్నారు.ప్రాంగణం మొత్తం "జై శ్రీరామ్" నినాదాలతో మారుమ్రోగి భక్తి వాతావరణాన్ని మరింతగా పెంచింది.అనంతరం విచ్చేసిన భక్తులకు పానకం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సెంటర్ వర్తక సంఘం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కిచ్చెన్న లక్ష్మారెడ్డి చొరవతో గ్రామంలో డ్రైనేజీ పనులు ప్రారంభం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో హెచ్ఎండిఏ నిధుల నుంచి రూ.10 లక్షలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కేటాయించబడ్డాయి.ఈరోజు గ్రామంలో డ్రైనేజీ పనులను సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌనిక సంతోష్,వార్డు సభ్యులు ప్రమీల, మహేందర్ గౌడ్,తిరుమలేష్,అనసూయ, యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్,మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రేఖ బాబు రావు,నరసింహ గౌడ్,యాదయ్య,అరవింద్,శ్రీశైలం గౌడ్,అల్లే యాదయ్య,సంజీవ తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి చేపడుతున్న ఈ పనులతో ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడనున్నాయి.

## కేంద్ర నిధులతో గ్రామాభివృద్ధి సీసీ రోడ్ల పనులకు శ్రీకారం



నేటి శుభోదయ వికారాబాద్ 27మార్చి :వికారాబాద్ జిల్లా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల మంజూరు చేసిన ఎన్ఆర్ఈజీఎస్ మరియు ఎంపీ నిధులతో నవాబ్‌పేట్ మండలంలోని అత్తాపూర్, పూలపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రకాంత్, రాష్ట్ర ఐటీ సెల్ కో-కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, గాలయ్యతో పాటు స్థానిక నాయకులు, గ్రామ పాలకవర్గం, వార్డు సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమంతో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రత్నం, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కువ నిధులు మంజూరు చేశారని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గం మరియు మండల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ఎంపీ సహకారంతో తీసుకువస్తానని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలు హర్షిస్తున్నారని పేర్కొన్నారు.తదనంతరం అక్నాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మండల బీజేపీ నాయకులతో కలిసి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భీమ్ రెడ్డి, మల్లేశం, గోపాల్ గౌడ్, మహేందర్, గోపాల్ రెడ్డి, రవీందర్ చారి, సత్యం, బంధయ్య, గుణకర్ రెడ్డి, మాణిక్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొప్పునూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో
# సీతారాముల కళ్యాణ మహోత్సవము

**మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి**

**కొప్పునూరు గ్రామ భారత రాష్ట్ర సమితి నాయకులు**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ : చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని కొప్పునూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ లో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరి సమక్షంలో కన్నుల పండుగగా జరిపించడం జరిగినది. ఈ యొక్క సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడానికి కనులారా చూడడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని రైతులకు పంటలు బాగా పండి సిరిసంపదలు కలగాలని శ్రీరాముడిని శ్రేష్ట హృదయాలతో మొక్కిన కొప్పునూరు భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించిన వారిలో చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ , నాయకులు సీతారాముల కళ్యాణ నిర్వహకులు ఉలపాల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తగరం కుర్మయ్య, మాజీ రెండవ వార్డ్ మెంబర్ తగరం నరసింహ, ఎల్లారెడ్డి, పోలమోనీ కురుమూర్తి, గిరి ప్రసాద్, హిట్లర్ నరసింహ, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ తగరం నాగరాజు, తోట్ల నాగేంద్రం, సందెపోగు కుర్మయ్య, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కేసిరెడ్డి దినేష్ రెడ్డి, గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు.

## గుమ్మడవెల్లి, ఆకుల మైలారం గ్రామాలకు నెట్ సేవలు
## పునరుద్ధరణకు-కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన పల్స నర్సింహా గౌడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి27:) రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గుమ్మడవెల్లి, ఆకుల మైలారం గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా పథకం కింద గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు భారత్ నెట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో ప్రతి గ్రామ పంచాయతీకి కేబుల్ వైర్లు ఏర్పాటు చేసినప్పటికీ, మీరఖాన్‌పేట్ రోడ్డు విస్తరణ పనుల సమయంలో బీఎస్ఎన్ఎల్‌కు చెందిన కేబుల్ వైర్లు తెగిపోవడంతో గుమ్మడవెల్లి, ఆకుల మైలారం గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు నెట్ సౌకర్యం లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పల్స నర్సింహా గౌడ్ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శుక్రవారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.తెగిన కేబుల్ వైర్లను తక్షణమే మరమ్మతు చేసి గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించాలని కోరారు.కేంద్రమంత్రి సమస్యను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సీతారాముల కళ్యాణం తిలకించడం పూర్వజన్మ సుకృతం
**:మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.**



రాజేంద్ర నగర్,మార్చి27(నేటి శుభోదయ):సీతారాముల కళ్యాణం తిలకించడం మానవులు చేసుకున్న పూర్వజన్మ సుకృతమని మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీ గూడ,మధుబన్ కాలనీలలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించడం జరిగిందని తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరిని కలిసిన మున్సిపల్
# చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



వైరా, నేటి శుభోదయ ::: వైరాలో భద్రాచలం సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న అనంతరం వైరాకు శుక్రవారం విచ్చేసిన పశుసంవర్ధక క్రీడలు అండ్ యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మల్లు ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిని, డిసిసి అధ్యక్షులు నూతిసత్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ 20 వ వార్డ్ కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు, ఎన్ వి ఎస్ గార్డెన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధికారి ప్రతినిధి పమ్మి అశోక్, వీరం శెట్టి సీతారాములు, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపల్లి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో
# ఘనంగా సీతారాముల కళ్యాణ నిర్వహణ



నేటి శుభోదయ వికారాబాద్ 27మార్చి :వికారాబాద్ ఆలంపల్లి గ్రామంలో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ వేడుకలో 22వ వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిగులపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బుచ్చిబాబు గౌడ్ పాల్గొన్నారు.అలాగే ఆలంపల్లి గ్రామ సభ్యులు రవీందర్ రెడ్డి, శరత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, కార్యక్రమం భక్తి భావంతో ముగిసింది.

## పట్టణకేంద్రంలోని మోక్షనంద ఆశ్రమంలో
## శ్రీరాముని కళ్యాణోత్సవన్ని ఘనంగా నిర్వహణ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ) మార్చి 27.:భీంగల్ పట్టణంలోని శుక్రవారం మోక్షనంద ఆశ్రమం(వాగు గడ్డ) సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సీతరాముల కళ్యాణోత్సవం కొరకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తు భక్తులు భారీగా హాజరై భక్తి శ్రద్ధలతో కళ్యాణోత్సవన్ని వీక్షించారు. వేద పండితులు రఘు పంతులు, ధనుంజయ, మురళి పంతుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా కార్యక్రమన్ని నిర్వహించగా, ఆశ్రమం పరిసరలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడయి. ఈ సందర్భంగా ఆశ్రమంలో పూజలు, హోమాలు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, రాజకీయ నాయకులు ముత్యాల సునీల్ కుమార్, మానాల మోహన్ రెడ్డి, మూడు గైండ్ల సంఘాలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నిర్దవెల్లిలో సామరస్య సందేశం వెలిగించిన శ్రీరామనవమి
**"రామ్ జీ హమ్ భీ ఆగయే" - మత సామరస్యానికి వెలుగులు**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. "హిందూ ముస్లిం భాయి భాయి" అనే నానుడికి అర్థం వచ్చేలా ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా హనుమాన్ దేవాలయానికి చేరుకుని శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు "రామ్ జీ హమ్ భీ ఆగయే" అంటూ శ్రీరామ భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ముస్లిం నాయకులు, యువకులు కూడా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హిందూ మతపరమైన వేడుకల్లో ముస్లింలు పాల్గొనరనే భావనకు ఇది గట్టి సమాధానంగా నిలిచింది. మతాలు వేర్వేరు అయినా, మనుషుల మధ్య ప్రేమ, సోదరభావం ఒకటే అన్న సందేశం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది.ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి శ్రీరామనవమి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని ముస్లిం సోదరులు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



## రాములోరి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే
# పుట్ట మధూకర్- శైలజ దంపతులు



మంథని, మార్చి -27, నేటిశుభోదయ : శ్రీరామనవమి సందర్భంగా మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని శ్రీ కోదండ రామాలయం లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులకు నిర్వాహకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు సంప్రదాయ పద్ధతిల్లో జరిగిపిన శ్రీ సీతారాముల కళ్యాణ తంతును వారు తిలకించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కనవేనా స్వప్న - శ్రీనివాస్, ఆంజనేయ స్వామి మాల ధరించిన స్వాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాయమవుతున్న పార్కు స్థలం
## ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్,మార్చ్ 27(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి,కాటేదాన్,టి.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ పరిధిలోని సర్వేనెంబర్ 156/1/2 గత లేఔట్ లో సుమారు 1200 గజాల స్థలం లేఅవుట్ లో ఉన్నది. కానీ దాన్ని మట్టి పోసి కొందరు పార్కు స్థలం లేకుండానే చేయాలని చూస్తున్నారు.హైడ్రా,జిహెచ్ఎంసి అధికారులు పార్కు స్థలాన్ని కాపాడాలి ఆ పార్కు స్థలం సుమారు నాలుగు కోట్ల రూపాయల విలువ చేసే స్థలం కాలనీ స్థానిక ప్రజలు కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా హైడ్రా,జిహెచ్ఎంసి అధికారులు తగిన చర్యలు తీసుకోని పార్కు స్థలాన్ని కాపాడాలని పార్కుగా హద్దులు ఏర్పాటు చేయాలని చెప్పేసి డిమాండ్ చేస్తున్నారు.

## కుమార్ కు వీర జవాన్ జాతీయ పురస్కారం



మంథని / కమాన్పూర్ , మార్చి -27: నేటిశుభోదయ :పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కుక్క కుమార్ కు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీర జవాన్ జాతీయ పురస్కారం అందుకున్నారు. యువతను సైన్యంలో చేరేలా ప్రోత్సహిస్తూ ఉచితంగా శిక్షణ అందిస్తున్నందుకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. కుక్క కుమార్ అనేకమంది యువకులకు ఫిజికల్ మరియు మెంటల్ ట్రైనింగ్ అందిస్తూ, సైన్యంలో చేరే దిశగా వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆయన శిక్షణ ద్వారా పలువురు ఇప్పటికే రక్షణ దళాల్లో చేరినట్లు సమాచారం. యువతలో దేశ సేవా భావన పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. గతంలో డ్యూటీ పూర్తి చేసిన అతను ఇంటి దగ్గర ఖాళీగా ఉండకుండా మరింతమంది యువకులను దేశ సేవ దిశగా ప్రోత్సహిస్తున్నారు.

## దివ్యాంగులకు చేయూత గ్రామ సర్పంచ్
# చేతుల మీదుగా ట్రై సైకిళ్ల పంపిణీ



బోనకల్ :: మండల పరిధిలోని ఆలపాడు గ్రామంలో దివ్యాంగుల పట్ల మానవత్వాన్ని చాటుతూ గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరావు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన పదిలం వీరమ్మ మరియు దొంతబోయిన రమాదేవిలకు ట్రై సైకిళ్లు అందజేసి వారి దైనందిన జీవనాన్ని సులభతరం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సైదమ్మ , నాల్గవ వార్డు మెంబర్ షేక్ చాంద్ సాహెబ్ , ఐదవ వార్డు మెంబర్ అల్లిక కబ్బయ్య , ఆరవ వార్డు మెంబర్ చిన్న కేసి కిరణ్ , తొమ్మిదో వార్డు మెంబర్ షేక్ రేష్మ పాల్గొన్నారు. అలాగే సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్‌ను అభినందిస్తూ, దివ్యాంగుల పట్ల చూపిన సేవా భావం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక బాధ్యతను ప్రతిబింబించిందని తెలిపారు.

# ఘనంగా శ్రీరామనవ మి వేడుకలు

**కళ్యాణాన్ని తిలకించిన భక్తులు**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా ప్రతి గ్రామంలో ప్రతి చోట నిర్వహించారు. సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని గౌండ్ల పాలెం గ్రామంలో జరిగిన సీతారామ కళ్యాణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు శాంతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బొడ్డు రామకృష్ణ దంపతులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గుడి వద్ద సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన షెడ్ ను సర్పంచ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. తాటిపూడి గ్రామంలో జరిగిన సీతారామ కళ్యాణం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులు, పలువురు పీటాలు మీద కూర్చుని సీతారామ కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. వైరాలో, కూరగాయల మార్కెట్ నందు సీతారామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

## వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు



మంథని, మార్చి -27, నేటిశుభోదయ :మంథని మండలంలోని గుంజపడుగు, శ్రీరామ్ నగర్, మైదుపల్లి, ఆరెంద, వెంకటాపూర్, ఎగ్లాస్పూర్, సూరయ్య పల్లె, నాగారం, మల్లేపల్లి గ్రామాలతో పాటు మంథని పట్టణంలోని గోదావరి నది తీరంలో గల శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, శ్రీ అయ్యప్ప దేవాలయంలో లోక కళ్యాణార్థం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 19న ప్రారంభమైన శ్రీరామనవరాత్రి ఉత్సవములు శుక్రవారం రాముల కళ్యాణం తో ఘనంగా ముగిశాయి. పునర్వసు నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తం న శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు. కళ్యాణ వేడుకలు తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కళ్యాణ వేడుకలు నిర్వహించిన ప్రాంతాల్లో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణ అక్షింతలు తలపై వేసుకొని భక్తులు పునీతులయ్యారు.

## పెద్ద మారూర్ గ్రామంలో వైభవంగా
## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



వనపర్తి జిల్లా నేటి శుభోదయ , మార్చి 27చిన్నంబావి మండలం:శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నంబావి మండల పెద్దమారూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. లోక కళ్యాణం కోసం నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారం, వేద పండితులు నిర్ణయించిన శుభ ముహూర్తానికి స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు పెద్దమారూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే క్యాతుర్ రాం రెడ్డి యశోదమ్మ దంపతులు అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. అలాగే బడ వెంకటేశ్వర్లు ప్రతి సంవత్సరం రాముల వారి సన్నిధిలో ప్రసాదం పానకం భక్తులకు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి జగ్గారి శ్రీధర్ రెడ్డి లావణ్య ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు హనుమంతరావు వడ్ల బిచ్చన్న రమణయ్య ధర్మ రెడ్డి ఆటో వెంకటేష్ చట్టమోని ఆంజనేయులు ఆటో వెంకటేష్ నగేష్ బాలస్వామి మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ జగ్గారి భగవంత రెడ్డి ప్రవీణ్ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరాముని స్ఫూర్తితో జీవితం పావనం అవ్వాలి కావలి దశరథ

**శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై**

**ఉండాలి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . కావలి దశరథ మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు.ప్రతి మనసులో రాముడు నివసిస్తే ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



మంచిర్యాల మార్చి 27, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో:శ్రీ రామ నవమి సందర్భంగా మంచిర్యాల హైటెక్ సిటీలోని శ్రీ హరిహరక్షేత్ర దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పాలపొరక కార్యక్రమంతో ప్రారంభమైన ఈ వేడుకలో స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ వారు సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు శ్రీనివాస్ రావు దేశ్ పాండే, ఎస్. రవికాంత్ తెలిపారు.ఈ కల్యాణ మహోత్సవంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, అదనపు కలెక్టర్ గూడూరు శ్రీనివాసరావు దంపతులు, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య దంపతులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అలాగే 52వ డివిజన్ కార్పొరేటర్ సాయిని స్రవంతి కిషోర్ దంపతులు కూడా హాజరయ్యారు. కల్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ కార్యక్రమంలో హైటెక్ సిటీ, గొల్లవాడ, జన్మభూమి నగర్ ప్రాంతాల భక్తులు, హరిహరక్షేత్ర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సేవకు సత్కారం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీకి చెందిన రైతు. వైరా మేజర్ గ్రామపంచాయతీమాజీఉపసర్పంచ్ తాంద్ర పెద్ద బ్రహ్మం అలియాస్ పుప్పాల బ్రహ్మం తనకు చేసిన ప్రథమ చికిత్స సేవకుగాను గండగల పాడు గ్రామానికి చెందిన పూర్ణ కంటి దాసు ఆర్.ఎం.పి బంగారు ఉంగరాన్ని 54000బహుకరించి తన దయా హృదయాన్ని చాటుకున్నారు గత ఏడేళ్ల క్రితం షుగర్ రావడంతో కాలుకు గాయమై బాధపడుతున్న తరుణంలో తనకు అనేక సేవలు చేసిన దాసు సేవలను గుర్తించి శాలువాతో సన్మానించి బంగారు ఉంగరాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ దంపతులు



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ప్రాచీన రామ మందిరంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రాములవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్, ఆయన సతీమణి మాలదేవి షేట్కార్ దంపతులు ఆలయానికి విచ్చేసి రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద, బాణపురం రాజు, గోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, పాండు,రాజు షెట్ తదితరులు ఉన్నారు.

## 4న ప్రపంచ శాంతి కోసం ఖమ్మంలో రన్ ఫర్ జీసస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ శాంతి కోసం తూర్పు పశ్చిమ దేశాలలో యుద్ధాలు సమసి పోవాలని ఆకాంక్షిస్తూ వచ్చేనెల 4వ తేదీ ఉదయం 6 గంటలకు ఖమ్మం నగరంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఆర్ సీ ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలిపారు. శనివారం బిషప్ హౌస్ లో రన్ ఫర్ జీసస్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ అన్ని డైసిస్లా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఫాదర్లు, పాస్టర్లు, విశ్వాసులంతా సమిష్టిగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . తూర్పు పశ్చిమ దేశాలలో యుద్ధాలు ఆగిపోవాలని, శాంతి సౌరబాలు వెల్లి విరియాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నామన్నారు. గుడ్ ఫ్రైడే తర్వాత రోజు ఈస్టర్ ముందు రోజు శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ఈ రన్ ఫర్ జీసస్ జరుగుతుందని పాల్గొనే క్రైస్తవులు తెల్ల టీ షర్ట్ ,టోపీ ధరించి పాల్గొనాలని కోరారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తప్పెట్ల సౌరి, మత గురువులు ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్, ఫాదర్ శ్రీకాంత్, పాస్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దంపతులు



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి: శ్రీరామనవమి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి సతీమణి మహా రెడ్డి జయశ్రీ రెడ్డి వారితోపాటు ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ షేట్కార్, విజయ్ బుజ్జి, బిఆర్ఎస్ నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.

## శంకరంపేట్ లో శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న

: ఖేఢ్ ఎమ్మెల్యే అనుపమ సంజీవరెడ్డి దంపతులు



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ (ఎ)మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు శ్రీ సీతారాముల స్వామివారిని దర్శించుకుని,పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి,భక్తి భావంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు



మంథని, మార్చి -27, నేటిశుభోదయ : మంథని పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం శ్రీరామ్ నగర్ లో శ్రీరామ దేవాలయంలో శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు మాట్లాడుతూడ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో, పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

# సీతారాముల కళ్యాణం

రామనామ జపంతో హోరెత్తిన దేవాలయాలు



కళ్యాణం తిలకించేందుకు పోటెత్తిన భక్తులు సదాశివపేట మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట లో పలు దేవాలయాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. తెల్లవారుజామున సుప్రభాత సేవ అర్చనలతో స్వస్తిశ్రీ వ్యవహారిక చాంద్రమానైన శ్రీ హరాభవ నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ నవమి పునర్వసు నక్షత్ర యుక్త అబ్జిత్ లగ్న శుభ ముహూర్తమున అర్చక స్వాములు శాస్త్రవేత్తంగా సీతారామచంద్రుని శ్రీ సీతాదేవితోకళ్యాణం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామ కళామందిరం దేవాలయం, సాయిబాబా మందిరం. హనుమాన్ నగర్ కాలనీ ఉన్న దేవాలయాల్లో కన్నుల పండుగ అర్చకులు కళ్యాణ నిర్వహించారు.మంత్రోచ్చారణ నడుమ భాజ భజంత్రీల సందడిలో రాములోరి కళ్యాణం కమనీయంగా ఘనంగా జరిగింది. శ్రీ రామా జై రామా జై జై రామ అంటూ భక్తులు శ్రీ రామ నామస్మరణంతో ఎటు చూసినా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామ జపంతో భక్తజనం పులకించింది శ్రీ రామ కళామందిరంలో చైత్ర శు॥ నవమి శుక్రవారము తేది 27-03-2026మవ12-00 గం॥ల నుండి కీవశేవ బ్రహ్మశ్రీ పాండు రంగారావు రాందాసి ఆశీస్సులతో శ్రీమతి కవితారవీంద్రనాథ్ రామదాసి సదాశివపేట గారిచే శ్రీరామ జన్మోత్సవ కథ, డోలారోహణము, తదుపరి తీర్థప్రసాదములు వితరణ చేశారు.అనంతరం శ్రీ నిజాంపురం పాండురంగం గుప్తద్వారా "ప్రసాద వితరణ".శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జీర్లపల్లి వెంకన్న. వేముల వెంకన్న దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదములు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సీతారాముల తలంబ్రాలు ఇవ్వడం జరిగింది అన్నదాన వితరణ చేశారు. హనుమాన్ నగర్ కాలనీలో రేజింతల్ సర్పంచ్ గడీల ఆశి రెడ్డి గీత. అనిల్ కుమార్ మౌనిక దంపతులచే శ్రీ సీతారాముల కళ్యాణం ఆశి రెడ్డి గృహంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలు పంచారు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అన్ని దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి

: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ

అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



భద్రాచలం, నేటి శుభోదయ ::: గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## రిమ్మనగూడలో వైభవంగా గోలోకాశ్రమం 51వ వార్షికోత్సవ వేడుకలు

భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

భారీగా తరలివచ్చిన భక్తులు, గ్రామస్తులు

కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం 27 శుక్రవారం మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. గ్రామంలోని ప్రసిద్ధ గోలోకాశ్రమం 51వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా ఖమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గజ్వేల్ సిఐ రవికుమార్ సీతారాములవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, అలాగే నిర్వాహకులు మాట్లాడుతూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో సీతారాముల వివాహ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణతో కళ్యాణ వేదిక శోభాయమానంగా మారింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రిమ్మనగూడ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గోలోకాశ్రమం వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్, ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, కమ్మ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.





## సాంప్రదాయ పద్ధతుల్లో శ్రీ సీతారాములకి ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డోలారోహనం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని, సాంప్రదాయ పద్ధతుల్లో శ్రీ సీతారాములకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు.శ్రీరాముని దర్శించుకునిజిల్లాప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ వాతావరణం భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీరామనవమి పర్వదినం భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ధర్మం, న్యాయం, సత్యానికి శ్రీరాముడు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరాముడి ఆచారాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో పట్టణ అధ్యక్షులుచీలమల్లన్న ,కార్యదర్శి వీరేషం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, చింతసాయినాథ్, కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్, దిడ్డిగా నాగేష్, సంక్షేప్ గౌడ్, పాలనేత్ర గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన సట్టి పాపిరెడ్డి గారికి 45,000 రూపాయలు.దేవునిపల్లి గ్రామానికి చెందిన చింతకాయల రమేష్ గారికి 12,000 రూపాయలు.అల్లికాన్ పల్లి గ్రామానికి చెందిన రమావత్ శ్రీనివాస్ గారికి 9000 రూపాయలు. వారి వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచ్లు మోహన్ రెడ్డి, గోపాల్, మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, భూపాల్, నాయకులు నారాయణ, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## 44 వ డివిజన్ లో పాలెపు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో శుక్రవారం శ్రీ రామ నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా 44 వ డివిజన్ లో శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ కళ్యాణ వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొని సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, 44 వ డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్.

ఉప సర్పంచ్ కాసాని రవి గౌడ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చ్ 27:యాచారం మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బొగ్గుల గట్టు సీతారామచంద్ర కళ్యాణం మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు నిర్వహకులు లలితా కిషన్ నాయక్ దంపతులు, పొన్నగంటి భాగ్యమ్మ మోహన్,పాలకుర్ల విఘ్నేశ్వరి రమేష్, బోధన పల్లి అలేఖ్య గోవర్ధన్ రెడ్డి, స్వామివారి కల్యాణోత్సవంలో కళ్యాణాన్ని జరిపించే కన్నుల విందుగా భక్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి వేల సంఖ్యలో భక్తుల సందడి ముగ్గుల గట్టు పైన కులాలంగా మారింది. స్వామివారి కల్యాణాన్ని వీక్షించడానికి మహిళ భక్తజనం పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ కమిటీ బొగ్గుల గట్టుకు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. స్వామి వారి యొక్క మొక్కులను తీర్చుకొని కోరికల్ని తీర్చాలని స్వామివారిని భక్తజనం అంతా కోరుకున్నారు. అదేవిధంగా స్వామివారి కళ్యాణానికి కానుకలు కూడా భక్తులు సమర్పించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ పెద్దలు ఓరుగంటి యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈర్లగంటి లక్ష్మీపతి గౌడ్, పాలకుర్ల లక్ష్మం పత్తి గౌడ్, నల్లవెల్లి గ్రామ పాలకవర్గం , ఆలయ కమిటీ డైరెక్టర్లు,గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున సీతారాముల కళ్యాణం మహోత్సవానికి పాల్గొన్నారు.



## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మారుతి రెడ్డి



నారాయణఖేడ్, మార్చి 26 నేటి శుభోదయ ప్రతినిధి:బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జ్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షునిగా జు. మారుతిరెడ్డి సమీప అభ్యర్థి భోజిరెడ్డిపై 5 ఓట్లతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు ప్రత్యర్థి లక్ష్మణ్ రావుపై 1 ఓటు తేడాతో గెలుపొందారు. మహిళ రిప్రజెంటివ్ గా భువనేశ్వరి, ట్రెజరర్ గా సాయిలు, సహాయ కార్యదర్శిగా ప్రమీల పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి. సుధాకర్ వ్యవహరించారు.నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు సన్మానించారు.

## ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



మియాపూర్ నేటి శుభోదయ ..ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు అధ్యక్షత వహించారు.ఈ పవిత్ర వేడుకలో వధువు సీతమ్మ తరపున అట్టేపల్లి పురుషోత్తం,దయాకర్ వారి కుటుంబ సభ్యులు, వరుడు రామయ్య తరపున నాగిశెట్టి ప్రసాద్, పిల్లి నాగరాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొని సీతారాముల కళ్యాణం ను శోభాయమానం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ముప్ప సత్యనారాయణ, మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి , పురుషోత్తం యాదవ్ రామకృష్ణ గౌడ్, మహేష్ యాదవ్, గంగాధర్, నాగులు పటేల్, అట్టేపల్లి పురుషోత్తం, సమ్మెట ప్రసాద్ , అట్టేపల్లి శ్రీరాములు , అట్టేపల్లి దయాకర్ , పిల్లి నాగరాజు, డాక్టర్ రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ చౌదరి, మొహమ్మద్ ఖాజా, నాగిశెట్టి వినీత్, తంగెళ్ల సాయి తేజ, అట్టేపల్లి ప్రశాంత్ నాయుడు , చంద్రహాస్ , రాజశేఖర్, గిరి ,వినోద్ ,శ్రీకాంత్, చంద్రికా, కల్పన, ప్రీతి కమిటీ సభ్యులు కాలనీ వాసులు మీడియా మిత్రులు పుట్ట వినయ్, కబీర్. ఎ ఆర్ పి టీం సభ్యులు పాల్గొన్నారు.ఈ వేడుకలో కాలనీ నివాసితులు భక్తిశ్రద్ధలతో పాల్గొని, శ్రీ సీతారాముల వారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, పాల్గొన్న భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక కమిటీ సభ్యులకు, సహకరించిన అందరికీ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మామిడిపల్లిలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

**రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు**

**"జై శ్రీరామ్"నినాదాలతో ఉత్సాహంగా బైక్ ర్యాలీ ప్రారంభం**

**బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27 : షాద్ నగర్ నియోజవర్గంలోని నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు.శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీరామ శోభ యాత్రలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు భక్తులు కాషాయ జెండాలు పట్టుకుని"జై శ్రీరామ్" నినాదాలతో ర్యాలీ నిర్వహించడం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమాప్రవీణ్ రెడ్డి,మామిడి పల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రమ్ రెడ్డి,నాయకులు రఘుపతి రెడ్డి, అశ్రఫ్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,వినోద్,కిరణ్ గౌడ్,కారే శ్రీకాంత్,ప్రభాకర్,భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## మియాపూర్ డివిజన్ వివిధకాలనీలలో

## సీతారామ కళ్యాణ మహోత్సవాలు

**పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్**



మియాపూర్ నేటి శుభోదయ ..:మియాపూర్ పరిధిలోని సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్, అరబిందో కాలనీలలో నిర్వహించిన పవిత్రమైన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలలో,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, టి పి సి సి జనరల్ సెక్రటరీ వి జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు , చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ లు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలు సాయి రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎండీ షా మరియు సభ్యులు ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు, అరబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభ సందర్భంలో ప్రతి ప్రాంతంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి భావంతో నిర్వహించబడగా, అతిథులను శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, దోర్నాల రవి కుమార్, గోకినేపల్లి రమేష్, నాని, అశోక్, రాజేష్, సతీష్, గురువులు, వినయ్, జగన్, మనోజ్, నవీన్ యాదవ్ తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన సాయి రామ్ నగర్, ప్రశాంత్ నగర్ , అరబిందో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాముడి దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని, సమాజ సేవలో నిరంతరం ముందుండే శక్తి ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో

## కుటుంబ సభ్యులతో పాల్గొన్న శ్రీను బాబు



పెద్దపల్లి , మార్చి -27 ,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం వద్ద స్వామి వారి దివ్య కళ్యాణాన్ని కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యక్షంగా దర్శించుకున్నారు. కళ్యాణ వేడుకల సమయంలో హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే ఈ పవిత్ర వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఇలాంటి దైవ కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.అనంతరం గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడిన శ్రీను బాబు ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన ప్రధాన లక్ష్యమని ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలకు మార్గదర్శకాలు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**శ్రీరామ భక్తి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ అతనిది మార్చి 27 :షాద్ నగర్ పట్టణంలోని పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి కల్యాణోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముని దివ్య కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు. పండుగ ఉత్సాహంలో భక్తులతో కలిసిమెలిసి పాల్గొన్న ఆయన, ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలను మార్గదర్శనం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, అశోక్ యాదవ్, గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్లు నందకిషోర్, చెట్ల నరసింహా, నాయకులు చెట్ల శంకర్, బాలాజీ, శ్రీనాథ్, కావలి అశోక్ యాదవ్, కావలి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, శశాంక్, అంజి, కంది రాఘవేందర్ గౌడ్, బాలు యాదవ్, సందీప్ సింగ్, హనుమంతు, సిద్ధు యాదవ్, శ్రీకాంత్, రాజశేఖర్, పేపర్ శివ, సంతోష్, సంజు నాయక్, సతీష్, నవీన్, ప్రవీణ్, శివ నాయక్, వెంకట్ యాదవ్, శ్రీను, తేజ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభం



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.3 లక్షలతో ఎడోవ వార్డు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు ,ఎడోవ వార్డు సభ్యులు సీమల శ్రీనివాసులు, ఐదవ వార్డు సభ్యులు వలికె శ్రీనివాస్, ఆరోవ వార్డు సభ్యులు ఆరె రాఘవేందర్, పదవ వార్డు సభ్యులు దన్నె రామకృష్ణ లు ప్రారంభించారు.గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై పనుల ప్రారంభానికి మద్దతు తెలిపారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు.గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీ రామ నవమి వేడుకలలో పాల్గొన్న

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. శ్రీరామ నవమి వేడుకను గ్రామస్థులంతా ఎక తాటి పై నిర్వహించగా అన్నదాన వితరణ కొమిరిశెట్టి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాజాగూడ గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## సేవాభావంతో ముందుకు వచ్చిన ఆచార్య పాఠశాలకు విరాళం

**ఘనంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం...**




నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణం లోనిశ్రీ సరస్వతీ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న చంద్రశేఖర్ ఆచార్య మాట్లాడుతూ... దేశ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించడంలో విద్యకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే శ్రీ సరస్వతీ విద్యాపీఠం స్థాపించబడిందని వివరించారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, మంచి విలువలు, ఆచారాలు, భారతీయ సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించే సాధనమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆచార్య పాఠశాల అభివృద్ధి కోసం 11,000 రూపాయలను సేవా నిధిగా అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అర్థం చంద్రశేఖర్, సహ కార్యదర్శి శివరాజ్, గోవర్ధన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు మరియు విద్యార్థి బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాములోరి కళ్యాణ వైభోగము

**పెంజర్లలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో**

**అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం**

**కళ్యాణం లో పాల్గొన్న సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**

**దంపతులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిడి జనార్ధన్ రెడ్డి దంపతులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27: శ్రీరామనవమి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి కళ్యాణంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ దంపతులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిడి జనార్ధన్ రెడ్డి దంపతులు పాల్గొని ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కల్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది.ఈ మహత్తర కార్యక్రమానికి భక్తజనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను,శాంతిని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,మామిడి విక్రమ్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,దామోదర్ రెడ్డి,దేశాల రమేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణం.



సదాశివపేట మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి :శ్రీ వీరాంజనేయ స్వామి హనుమాన్ నగర్ ఆలయ కమిటీ భక్త బృందం కాలనీ వాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.విజయ గణపతి నవగ్రహ శివ పంచాయతన సహిత శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవశీ భక్తకోటి ఆదర్శంగా ధర్మస్థాపన కోసం అవతరించిన భగవాన్ శ్రీరాముని జన్మోత్సవాన్ని పురస్కరించుకొని మన అరవిల్లు పట్టణం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చంద్రమాన శ్రీ పరాభవ నామ చైత్ర శు నవమి, పునర్వసు నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున లక్ష్మీదేవి విష్ణుమూర్తి స్వరూపమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ వరలక్ష్మి కోల్కూర్ ప్రవీణ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం హనుమాన్ నగర్ కాలనీలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పల్లకి సేవ నిర్వహించనున్నామన్నారు.

## తీగాపూర్ లో సీతారాముల కల్యాణ వైభోగం

**కళ్యాణం లో పాల్గొన్న సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి**

**సీఐ నర్సయ్యను సన్మానించిన సర్పంచ్ దంపతులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మార్చి 27 : శ్రీరామనవమి పురస్కరించుకొని షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అశేష భక్తజన సందోహం నడుమ వేద మంత్రాలు,మంగళ వాయిద్యా లతో పండితులు సీతారాముల కల్యాణమహోత్సవాన్ని వైభవంగా,అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన సీఐ నరసయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఏ మచ్చ లేకుండా రాజ్యాన్ని పాలించిన శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శమని ఆమె అన్నారు. ఆధ్యాత్మిక మయమైన ఈ ఉత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన భాగ్యంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు,మైసిగళ్ల రమేష్,ఆంజనేయులు, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం.. చూతము రారండి..

**సీతారామ కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి**

**శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..**

**ఫరూక్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో**

**శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27:శ్రీ సీతారాముల కళ్యాణం.. సీతము రారండి.. అంటూ తరలివచ్చిన వేలాది భక్తులతో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు జడ్పిటిసి కందివరం సూర్యప్రకాష్, వంకాయల నారాయణరెడ్డి, రఘునాథ్ యాదవ్, కుమార్ గౌడ్, ఫరూక్ నగర్ (జానంపేట) పట్టణంలోని ఆఫీసర్స్



కాలనీలో జరిగిన సీతారామ కళ్యాణ ఉత్సవానికి తరలివచ్చారు. ఉత్సవంలో పాల్గొని స్వామివారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారిని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఏ మచ్చ లేకుండా రాజ్యాన్ని పాలించిన శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక మయమైన ఈ ఉత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన భాగ్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు నడిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు హాజరై కళ్యాణ మహోత్సవ తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అంధే మోహన్ ముదిరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, మురళీ మోహన్, దిలీప్, బచ్చలి నరేష్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్, సాధిక్, మాధవులు యాదవ్, యదిగిరి యాదవ్,శ్రీ నివాస్, తదితరులు పాల్గొన్నారు..

## టి.జి.యస్.ఆర్.టి.సి, సంగారెడ్డి డిపో పరిధిలో

## ఆర్టీసీ ప్రయాణికుల కోసం డయల్ యువర్ డి ఎం (డిపో మేనేజర్)

సంగారెడ్డి మార్చ్ 27 నేటి శుభోదయ ప్రతినిధి :టి.జి.యస్.ఆర్.టి.సి, సంగారెడ్డి డిపో పరిధిలో ఆర్టీసీ ప్రయాణికుల కోసం డయల్ యువర్ డి ఎం (డిపో మేనేజర్) సంగారెడ్డిలో మంచి స్పందన వచ్చిందని సంగారెడ్డి డిపో మేనేజర్ శ్రీ పి. ఉపేందర్ తెలిపారు.7గురు ప్రయాణికులు తమ అమూల్యమైన సూచనలు సలహాలు డయల్ యువర్ డి ఎం కార్యక్రమానికి అందజేయడం జరగింది అని ఒక ప్రకటనలో తెలిపారు.శుక్ర వారం ఉదయం 11 00 గం:ల నుండి 12:00 గం:ల వరకు జరగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమములో ముఖ్యంగా ఎద్దుమైలారం నుండి వీరయ్య మాట్లాడుతూ శంకరపల్లి రూట్ లో బస్సులు పెంచాలని కోరారు, శాంతినగర్ నుండి పాండు మాట్లాడతు సంగారెడ్డి నుండి నిర్మల్ కి 05:00 జఋు మెదక్ రామాయంపేట మీదుగా బస్ నడపాలని తెలిపారు.పసల్ వాది నుండి శ్రీనివాస్ మాట్లాడుతు సంగారెడ్డి నుండి యాదగిరిగుట్ట కి సర్వీసులు నడపాలని కోరారు. సంగారెడ్డి నుండి నర్సి రెడ్డి మాట్లాడతూ మధ్యాహ్న సమయంలో సంగారెడ్డి నుండి జేబీఎస్ మీదుగా హన్మకొండ కు బస్సులు నడపాలని కోరారు, రఘు సంగారెడ్డి నుండి మాట్లాడుతు చౌరస్తా వద్ద ప్రయాణికుల కోసం టెంట్ వేయాలని తెలిపారు. శ్రీకాంత్ జుల్కల్ నుండి మాట్లాడతు జుల్కల్ మరియు శంకరపల్లి కి బస్సులు పెంచాలని కోరారు.సదానందం జోగిపేట్ నుండి మాట్లాడుతు ఉదయం 4:30 సమయంలో జోగిపేట్ నుండి జేబీఎస్ కి బసు నడపాలని కోరారు.డిపోమేనేజర్ సంగారెడ్డి డిపో.

## షాద్ నగర్ లో ఘనంగా శోభయాత్ర ప్రారంభం

**శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**శోభయాత్రకు హాజరైన బిజెపి ఆర్ఎస్ఎస్**

**విశ్వహిందూ పరిషత్ హిందూ వాహిని నాయకులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27 :శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీరామ శోభాయాత్రను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారు రమేష్, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, చట్ల వెంకటేష్, బసవం అప్ప (చైర్మన్), అందే మోహన్ (వైస్ చైర్మన్), హిందూ వాహిని అధ్యక్షుడు రాఘవేందర్, బిజెపి ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ తదితరులు పాల్గొన్నారు.ఈ శోభాయాత్రలో వేలాది మంది కార్యకర్తలు, శ్రీరామ భక్తులు ఉత్సాహంగా పాల్గొని భక్తి భావాన్ని చాటారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది..



## సంగారెడ్డి జిల్లా ద్వారా అక్రమ రావాణకు అడ్డుకట్టా

**జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు..**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 27 నేటి శుభోదయంప్రతినిధి :సంగారెడ్డి జిల్లా నుండి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన వాహనాల తనిఖీలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు మరియు సున్నిత ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ఈ తనిఖీలలో అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేయడం జరుగుతుంది. మద్యం, గంజాయి, పేలుడు పదార్థాలు, అక్రమ ఆయుధాలు మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించడం జరుగుతుంది.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# శ్రీ రామ మందిరంలో అంబరానంటిన

## శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**– ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ దాతగా తోట కుటుంబం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48 వ డివిజన్ సారధి నగర్ ప్రాంతంలో 1972లో స్థాపితమైన శ్రీరామ మందిరంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలు కందికొండ అరవింద్ నాగవేణి కుటుంబ సభ్యులచే శుక్రవారం శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి దైవదర్శనాన్ని పొందారు. తదనంతరం భక్తులు స్వామివారి కళ్యాణ మండపంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పలు తీర్థ ప్రసాదములు తోట కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ సారధి నగర్ ప్రాంతంలో ఆనాడు కొందరి ముఖ్యులు ఆలోచన మేరకు అనేకమంది భక్తుల ప్రోత్సాహంతో 1972లో శ్రీరామ మందిరం నిర్మాణం చేసి ప్రతి



సంవత్సరం భక్తులు అందిస్తున్న కానుకలతో ఆ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించటం చాలా శుభ పరిణామం అని ఇంతటి భక్తి పర్వమైన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మా కుటుంబ సభ్యులకు ఆ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ రామ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం రావడం మేము చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని తెలియ జేస్తూ, ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పాలకుడు శ్రీరామచంద్రమూర్తి అని లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చి భవిష్యత్తు తరాలకు



ఆదర్శంగా నిలిచిన ఆ శ్రీ సీతారామచంద్ర ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అనేక మంది దాతలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

**రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు**

**"జై శ్రీరామ్"నినాదాలతో ఉత్సాహంగా బైక్ ర్యాలీ ప్రారంభం**

**బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27 : షాద్ నగర్ నియోజవర్గంలోని నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీరామ శోభ యాత్రలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు భక్తులు కాషాయ జెండాలు పట్టుకుని"జై శ్రీరామ్" నినాదాలతో ర్యాలీ నిర్వహించడం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమాప్రవీణ్ రెడ్డి,మామిడి పల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రమ్ రెడ్డి,నాయకులు రఘుపతి రెడ్డి, ఆశ్రప్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,వినోద్,కిరణ్ గౌడ్,కారె శ్రీకాంత్,ప్రభాకర్,భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం



భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది. ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడిఆర్ఎఫ్ సిబ్బంది,స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాధితుడిని రక్షించి అంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది. ఆపదలో ఉన్న వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిడిఆర్ఎఫ్) బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన డిడిఆర్ఎఫ్ బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్,కానిస్టేబుళ్ళు రమేష్,వినోద్ కుమార్,రాజేష్,ఫరీద్ బాబు,జమలయ్య,సాయి ఫణింద్ర,అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న దత్తాత్రేయ కమిటీ అధ్యక్షుడు

**మహాశెట్టి కాశీనాథ్ పాటిల్**



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి: శ్రీరామనవమి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్న నారాయణఖేడ్ మహా శెట్టి కాశీనాథ్ పాటిల్ వారితోపాటు దత్తాత్రేయ ఆలయ కమిటీ నిర్వాహకులు కౌన్సిలర్ వివేకానంద్, మరియు వడ్ల. సుభాష్ పెండ్కర్ కిషన్ రావు, వెంకట్ రావు, వడ్ల జ్ఞానేశ్వర్ తదితరులు భక్తులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి డివిజన్లో పలు దేవాలయాల్లో వైభవంగా సీతారాముల కళ్యాణం

**సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు లిఎస్. వెంకటేష్,మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్**



రాజేంద్రనగర్,మార్చి27(నేటి శుభోదయ):కాటేదాన్ డివిజన్ పరిధిలోనీ బాబుల్ రెడ్డి నగర్ లో వీరాంజనేయ స్వామి దేవాలయంలో ముమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్,ఎస్ వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా,జగన్,మల్లేష్ (మల్లు) .రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డినీ వేద పండితుల మంత్రోచవలతో శాలువ వేసి గణంగా సన్మానించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ కలిసి కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి డివిజన్లలోని వివిధ మండపాల వద్ద జరిగిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. కాటేదాన్,మైలర్ దేవ్ పల్లి ప్రాంతాల్లోని పలు ఆలయాలు,మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కార్తీక్ రెడ్డి,వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతూ,భక్తులతో కలిసి కల్యాణ వేడుకలను తిలకించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు .నిర్వాహకులు నాయకులను సాదరంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..మర్యాద పురుషోత్తముడైన శ్రీరామచంద్రుని కల్యాణం లోక కల్యాణానికి ప్రతీక. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ స్వామి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాను. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ధార్మిక,సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి. భక్తి భావంతో పాటు సోదర భావంతో ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్ ,మైసిరెడ్డి, రాజేష్, కొంపల్లి జగదీష్,జె సునీల్, భాస్కర్, శ్రీశైలం, మల్లేష్, జగన్, పోతురాజు రమేష్,కార్తీక్ ముదిరాజ్,రామ కృష్ణ,తిమ్మప్ప, బొంబాయి రవి,ప్రవీణ్ సన్నీ,నాని, అశోక్ కుమార్, ప్రసన్న, పద్మ, పుష్ప, శేఖర్, నరేష్, ప్రవీణ్, దుర్గ ప్రసాద్, శేఖర్, సాయి, కిషోర్, సందీప్, లింగం, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రాములోరి కళ్యాణం

**– సాంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు**

**– వేడుకకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందజేత**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**సీఎంతో పాటు వేడుకలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, పలువురు రాష్ట్ర మంత్రులు**

**– భక్తులతో పోటెత్తిన భద్రగిరి**

**--- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**



ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆకాశమంత పందిరి, భూదేవంత మండపం, వేదగోష పరిమళాలు, జయ జయ ద్వానాలు, ఇది, భద్రగిరినా, దక్షిణఅయోధ్యపురినా...! భక్తుల సంభ్రమాశ్చర్యాలు, ఖచ్చితంగా 12 గంటలకు సాంప్రదాయ అభిజిత్ లగ్నాన, రాములోరు సీతమ్మవారిని పరిణయం మాడారు. భద్రాచలంలో శుక్రవారం జరిగిన రాములోరి కళ్యాణం వైభోగమే. ముగ్ధ మనోహరమే. కనులారా తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. భద్రగిరి భక్తులతో పోటెత్తింది.

**- కమనీయం రాములోరి కళ్యాణం**

భద్రాచలం దివ్య క్షేత్రంలో మిథిలా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సీతారాముల పరిణయ వేడుక ఆబాల గోపాలాన్ని



మరిపించింది. ఆద్యాంతం భక్తులను కనువిందు చేసింది. శుక్రవారం వేకువజామునే రామాలయంలో తొలుత అర్చక స్వాములు స్వామివారికి సుప్రభాత సేవ జరిపారు. అనంతరం నివేదన గావించారు. మూలవర్లకు అభిషేకం జరిపారు. తొలుత ఆలయంలో ఏకాంతంగా ధృవమూర్తుల కళ్యాణం నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తులకు అలంకారం గావించారు. స్వామివారిని పల్లకిపై కూర్చుండబెట్టి వేదమంత్రాలు,బాజా భజంత్రీలు, కోలాట దృశ్యాలు నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారిని మిధిలా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును నిర్వహించారు. తొలుత తిరు కళ్యాణ సంకల్పం గావించారు. విశ్వక్సేన పూజ జరిపి, పుణ్యాహావాచనం గావించారు. 24 అంగుళాల పొడవు గల 12 దర్భలతో అల్లిన దర్భతాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రామయ్య కుడి చేతికి సీతమ్మ వారి ఎడమ చేతికి రక్షా సూత్రాలు తొడిగారు. స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు. అనంతరం కన్యాదానం చేశారు. మధ్యాహ్నం 12 గంటలు సమీపించగానే అభిజిత్ లగ్నాన సీతారాముల వారి శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనకమహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళ సూత్రాలు శ్రీ భక్త రామదాసు వారు చేయించిన మరొక మంగళసూత్రంతో కలిపి మొత్తం మూడు సూత్రాలతో మాంగల్యధారణ గావించారు. తదుపరి తలంబ్రాల తంతు జరిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తులు శ్రీరామ జయరామ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా జయ జయ ద్వానాలు చేశారు. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది. రామాలయ పరిసరాలు కిక్కిరిశాయి. కళ్యాణం అనంతరం భక్తులు భద్రాచల రామున్ని బారులు తీరి మరి దర్శించుకున్నారు. భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. స్థానికులు భక్తులకు అన్నదానం, పులిహోర,మజ్జిగ, మంచినీళ్ళు,పానకం అందజేసి తమ భక్తి భావాన్ని చాటారు

**- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సీఎం సమర్పణ**

**- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్లో భద్రాచలం తరలివచ్చిన సీఎం తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద రూ.351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మిధులా ప్రాంగణంకు చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ,సీతక్క,ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ దొర, పలువురు న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, భద్రాచలం రామాలయం ఈవో దామోదర్ రావు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ చేతుల మీదుగా సందేశ్ టైమ్స్ క్యాలెండర్ విడుదల



నారాయణఖేడ్ మార్చి 27 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో శుక్రవారం సందేశ్ టైమ్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సంగమేశ్వర, సంగారెడ్డి టౌన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు సమకాలీన సమాచారాన్ని చేరవేయడంలో పత్రికలు ఎంతో ముఖ్యమని తెలిపారు. సందేశ్ టైమ్స్ వంటి పత్రికలు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సాయిలు, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, బియస్ విర్ శెట్టి, రమేష్, మారుతి, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, పాల్గొన్నవారు సందేశ్ టైమ్స్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి కళ్యాణం

**ఆలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకటరెడ్డి. గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్. ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 27:యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి కళ్యాణం మహోత్సవం ఘనంగా ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ డైరెక్టర్లు, ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించిన దంపతులు ఏనుగుల అరుణ నర్సిరెడ్డి, దేశిడి ధనలక్ష్మి నరేష్ దంపతులు,స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. సీతారామ కళ్యాణ మహోత్సవంలో భక్త జనానికి అన్నదాన కార్యక్రమం కాయితి అలివేలు శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని చింతపండు గ్రామ ప్రజలు భక్తులు ముఖ్యంగా యువతి ,యువకులు మహిళలు,స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు స్వామి వారి కృప ఎల్లప్పుడూ చింతపట్ల గ్రామ ప్రజల పైన ఉండాలని జాతరకు వచ్చేసిన భక్తజనం కోరుకున్నారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆలయ కమిటీ డైరెక్టర్లు ఆలయ కమిటీ సభ్యులు చింతపట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం చింతపట్ల భక్తజనం వివిధ గ్రామాల నుంచి స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులతో పాటు అశేష జనం మధ్యన స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

## ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

**వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**

**మంచాలమండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడురావుల రాఘవ**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 27:మంచాల మండలం శ్రీరామనవమి సందర్భంగా ఆరుట్లగ్రామంలో శివాలయం ప్రాంగణంలో జరిగిన శ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శివాలయం ప్రాంగణం శివ నామ నామస్మరణతోమారు మ్రోగింది సీతారాములని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన వై యస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు రావులరాఘవ ఈకార్యక్రమంలో ఆరుట్ల గ్రామఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబాల బుగ్గరాములు ఎన్నూదుల సురే ష్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చిందంజంగయ్య మంకు వినోద్ శివ బర్మల వెంకటేష్ గ్రామస్తులు అంతటి చంద్రమౌళిగౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**: డాక్టర్ మెతుకు ఆనంద్**



నేటి శుభోదయ వికారాబాద్ 27 మార్చి :శ్రీరామ నవమి సందర్భంగా వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పలు దేవాలయాలలో జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దారూర్ మండలం కేరెల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరంలో మరియు వికారాబాద్ పట్టణంలోని శివారెడ్డి పేట్లోని మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా,



సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. శ్రీరామ నవమి పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మరియు పట్టణ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేంద్ర నియోజకవర్గం లోని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,మార్చి 27(నేటి శుభోదయ):శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ చిన్న గోల్కొండ,సిద్ధాంతి,ఆర్ బి నగర్,శాతంరాయి,మైలార్దేవపల్లిలోని దుర్గామాత గుడి,కాటేదాన్ వద్ద గల హనుమాన్ టెంపుల్ లో జరిగిన నవమి వేడుకలకు ప్రజల ఆహ్వానం మేరకు ఆయా కాలనీల్లో వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలకు హాజరై ఆ అపురూప దృశ్యాలని తిలకించి,ప్రజలంతా పాడిపంటలతో,అష్టఐశ్వర్యాలతో,సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ ప్రత్యేకమైన శ్రీరామనవమి రోజున ఆ శ్రీరాముని అనుగ్రహంతో మీ జీవితంలో కొత్త వెలుగు నిండాలని,అన్నింటి పరంగా వస్తున్న సమస్యలు తొలగిపోవాలని కోరుకోవడమైనది అన్నారు.పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో మనందరి మనసులు ఎప్పుడూ ప్రేమ,కరుణలతో నిండి,మంచి నడవడికలతో సమాజ శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ ఆదర్శ ప్రాయంగా నిలవాలని ప్రార్థించి..ప్రజలందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్జాల్ లో కన్నుల పండువగా సీతారామ కళ్యాణం

–రాముడు సీతమ్మను మనువాడిన ఘట్టాన్ని గ్రామస్తులంతా కనులార తిలకించారు

–సర్పంచ్ వానరాసి రాములమ్మ,కొడుకు వానరాసి వెంకటేష్

–ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి: 27) తలకొండపల్లి మండల పరిధిలోగల గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగాయి.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోగల వెల్జాల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి నవ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ,కుమారుడు వానరాసి వెంకటేష్ దంపతులు మరియు ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్,కుమార్ కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథులు మాజీ ఎంపిపి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ పెద్దలు హాజరయ్యారు.గ్రామ గ్రామాన గల దేవాలయలలో సీతారాముల కల్యాణ మహోత్సవంను నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలత,వైభవంగా జరిపించారు.రాముడు సీతమ్మను మనువాడిన ఘట్టాన్ని గ్రామస్తులంతా కనులార తిలకించారు.శ్రీరామనవమిగా పిలువబడే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను చాటడమే కాకుండా,రాముని ఆదర్శాలను గుర్తుచేస్తూ ఆధ్యాత్మికతతో గ్రామాలన్నీ పులకించిపోయాయి.గ్రామ పెద్దలు, మహిళలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.దేవాలయం ప్రాంగణాలలో భక్తులకు వాసవి క్లబ్ అధ్యక్షులు కూన శ్రీను గుప్తా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,వార్డు సభ్యులు,కవిత భాస్కర్,శ్రీశైలం, గ్రామస్తులు గోపాలకృష్ణ, నర్సిరెడ్డి, పోలచెన్నయ్య,సి ఎచ్ రాములు,నరేందర్ గౌడ్,మోహన్లాల్, విష్ణు వర్ధన్,రాజేందర్ రెడ్డి, బుచ్చయ్య,కమ్మరి సింహ్మయ్య,ప్రకాష్ గౌడ్,ఉపేందర్ రెడ్డి,రాజు గుప్తా, సుదర్శన్, నగేష్, సంపత్, రమేష్, సుల్తాన్, మణికంఠ, రాము, రాఘవేందర్, సాయి, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో వివిధ బస్తీలలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సీతారాం దూలపాళ



రాజేంద్రనగర్,మార్చి27(నేటి శుభోదయ):మణికొండలోని వివిధ దేవాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వహకులు తెలిపారు.శుక్రవారం మణికొండ రామ భక్తులు తలపెట్టిన మర్యాద పురుషోత్తముడు రామచంద్రుని,మహాసాధ్వి సీతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవములకు పలుచోట్ల హాజరు కావడం జరిగినది.శ్రీ సీతా రాముల కళ్యాణ కార్యక్రమాలలో భాగముగా మణికొండ క్వార్టర్స్ పైప్ లైన్ రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయము,మణికొండ షిర్డీ సాయి నగర్,ప్రెసెంట్ వ్యాలీలోని అమృత గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీకి,కేపి ఆర్ కాలనీలోని సుఖసా మెడోస్ అపార్ట్మెంట్,వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో తలపెట్టిన అలకాపూర్ మహాత్మా గాంధీ పార్కు,అలకాపూర్ గంగోత్రి నక్షత్ర అపార్ట్మెంట్ లలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్,విజయ లక్ష్మీ, సుమనళిని, భాను చందర్,రాజేంద్ర ప్రసాద్,మంజు, శ్రీధర్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా.. శ్రీ సీతారాముల కళ్యాణం



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో శుక్రవారం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేదమంత్రాల నడుమ, పండితుల ఆశీర్వాదాలతో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకలో జనంపల్లి శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వారి సేవాభావాన్ని గ్రామస్తులు ప్రశంసించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తృప్తిగా భోజనం చేశారు.కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. భజనలు,మంగళహారతులతో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం

దేవాలయ ధర్మకర్త గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి.



రాజేంద్రనగర్, మార్చి27 (నేటి శుభోదయ) :భద్రాద్రి సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం అత్తాపూర్ సర్కిల్ ఎర్రబోడ లోని సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భద్రాది సీతారాముల కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, రాఘవేందర్, భరత్ రెడ్డి,మనోజ్ కుమార్, వినయ్ పాల్ రెడ్డి, దినేష్, సాయి, అజయ్, మధు, ప్రశాంత్, మహేందర్ రెడ్డి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి వఖీల్ కు అరుద్దైన గౌరవం

విజయం తదనంతరం ట్రెజరర్ గా తామా

– ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆదివాసి సంక్షేమ పరిషత్ కోశాధికారి కొర్సా

ఆదివాసీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధిస్తా బాలరాజు

– ఉన్నత స్థాయిలను ఆవరోదించాలని కోరుతున్న ఆదివాసీ సంఘాలు

పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్న తామా బాలరాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దమ్మపేట మండల కేంద్రంలో ఉన్న జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ కం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు మొట్టమొదటిసారి బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. భార్య ఎన్నికల్లో భారీ మెజారిటీతో అధిష్టానం సాధించిన గొంది మురళీ మోహన్ కృష్ణ ప్రత్యేక విశిష్టతతో తామా బాలరాజు అభినందనలు తెలిపారు. తదుపరి గౌరవప్రదంగా బారు సభ్యులను కూడా ఎన్నుకోబడ్డారు. ఎన్నుకోబడ్డ బారు సభ్యులలో తన చిన్ననాటి పూర్వకాలంలో ఏర్పడిన కష్టాలను సైతం లెక్కచేయకుండా వకీల్ కావాలని లక్ష్యంతో పట్టుదలతో పట్టును సాధించి సమాజంలో అనేక చిక్కుముడి లేని ప్రశ్నలు కూడా విడదీసి విజయం సాధించిన ఘనత తామ బాలరాజు కు మాత్రమే ఉన్నది. నేడు ఏకంగా బాలరాజును బార్ సభ్యులుగా ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందని ఆనందో భవం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తామ బాలరాజు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి కష్టకాలం నుంచి పడ్డ కష్టాలను అంచులంచులుగా వివరించారు. నేడు ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన ఆదివాసి సోదరులేనని వారికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.

### - ప్రత్యేక ధన్యవాదాలు తమ్ముడు కొర్స దొర

ఆదివాసి రాష్ట్ర సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్స మాట్లాడుతూ తన జాతిలో తన సోదరుడు నేడు బార్ సభ్యత్వంలోనే కోశాధికారి సభ్యుడుగా ఉండటం తనకి సంతోషంగా ఉందని, ఇంతటి కష్ట పరిణామాలు ఎదురైనప్పటికీ తన సహాయ సహకారాలు తన తరుపున ఎప్పటికీ ఉంటాయని, మరింత ప్రోత్సహించారు. తన సోదరుడు బాలరాజు మరింత ఉన్న సోదరికి ఎదగడం ఇతనికి కావాలని, తన సోదరుడు నేడు బార అసోసియేషన్ సభ్యుడుగా ఎన్నుకోవడం తనకి ఎంతో ఆనందంగా ఉందని, మరింత ఉన్నత శిఖరాలను ఎదుర్కొని, ఉన్నత పదవులు నాశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కోర్స అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు.

## ఏజెన్సీ చట్టాలను వెక్కిరిస్తున్న గిరిజనేతరుల అహంకారం!

సర్పంచ్‌పై చెప్పుతో దాడి చేసిన పొరుగు రాష్ట్ర వ్యక్తి!

నిందితులను అరెస్ట్ చేయాలని గ్రామస్తులు డిమాండ్!



అశ్వరావుపేట మార్చి 27 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేటమండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామంలో గిరిజన హ క్కులు, ఆత్మగౌరవం ప్రశ్నార్థకంగా మారాయి. 1/70 వంటి కఠినమైన ఏజెన్సీ చట్టాలుఅమల్లో ఉన్న ప్రాం తంలో, రాజ్యాంగబద్ధమైన పదవి లో ఉన్న ఒక గిరిజన సర్పంచ్‌పై అధికారుల ముందే ఒక గిరిజనే తరుదు చెప్పుతో దాడి చేయడం తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. కావ డిగుండ్ల గ్రామ పంచాయతీ పరిధి లో జరుగుతున్న ఒక విచారణకు రెవెన్యూ అధికారులు, పంచాయ తీ కార్యదర్శి హాజరయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బుట్టా యిగూడెంకు చెందిన గిరిజనేతరు డు గుబ్బల సత్యంబాబు, తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా విచారణలోకి చొరబడ్డారు. గిరిజన సర్పంచ్ బాడిశ లక్ష్మణరావును, మాజీ ఎంపీటీసీ వాసం బుచ్చిరా జును లక్ష్యంగా చేసుకుని కులం పేరుతో దూషిస్తూ, అధికారుల స మక్షంలోనే సర్పంచ్ బాడిశ లక్ష్మణ రావు, గ్రామ పెద్ద కణితి జగ్గయ్య ను చెప్పుతో కొట్టి అమానుషంగా ప్రవర్తించారు. నీ అంతు చూస్తాను అంటూ వేలు చూపిస్తూ బహిరం గంగానే ప్రాణహాని తలపెడతామని బెదిరించారు.గుబ్బలసత్యంబా బు కు కావడి గుండ్ల గిరిజనేతరులైన తుమ్మూరు ప్రసాద్, జాడి బాబురా వు, షేక్ బషీర్ తో పాటు కావడి గుండ్ల గ్రామ గిరిజనులైన కుంజా బుచ్చిరాజు, గోవిందులు ప్రత్యక్షం గా సహకరించారు. వారు కూడా సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు పై దాడి చేశారు. వీరిపై వెంటనే కఠి గిన చర్యలు తీసుకొని శిక్షించాలని కావడిగుండ్ల గ్రామస్తులు కోరుతు న్నారు. అధికారుల మౌనం రా జకీయజోక్యంపైఅనుమానాలు ఈ ఘటన అధికారుల కళ్లముందే జరిగినా, నిందితుడు పక్క రాష్ట్రా నికి చెందిన వ్యక్తి కావడం, రాజకీ య అండదండలు ఉండటంతో కే సును నీరుగార్చే అవకాశం ఉందని గిరిజన సంఘాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గి రిజనుల రక్షణ కోసం ప్రత్యేక చట్టా లు ఉన్నాయి. కానీ, బయటి వ్యక్తు లు ఇక్కడకు వచ్చి ప్రజాప్రతిని ధు లపైనే భౌతిక దాడులకు దిగడం గి రిజన ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడ మే. ఈ ఘటనపై ఎస్సీ/ఎస్టీ అట్రా సిటీ చట్టం కింద కఠిన చర్యలు తీ సుకోవాలని, వీరికి సహకరించిన, దాదాడిలో పాల్గొన్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని గ్రామ స్థులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ శాసనసభ్యులు కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కొండి గారి రాములు సంతాప సభను విజయవంతం చేయం

:సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు.




రాజేంద్రనగర్,మార్చి27 (నేటి శుభోదయ):ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కొండి గారి రాములు సంతాప సభ ఇబ్రహీంపట్నంలో మార్చి 31న జరుగుతుందని సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు కోరారు.సిపిఐ శంషాబాద్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో సంతాప సభ పోస్టర్ విడుదల కార్యక్రమం మండల కార్యదర్శి నర్సగిరి ఆధ్వర్యంలో జరిగింది.ఈ విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి పర్వతాలుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ..కామ్రేడ్ కొండగారి రాములు విద్యార్థి దశ నుండే విప్లవోద్యమానికి ఆకర్షితులై ఎర్రజెండా చేతబట్టి ప్రజల తరపున ఎన్నో పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడు రాములు అని ఆయన కొనియాడారు రాములు లాంటి నిరాడంబర జీవి ఈనాటి తరానికి అవసరమని కొండగారి రాములు మరణం విప్లవోద్యమాలకు తీవ్ర నష్టమని ఆయన అన్నారు.ఇబ్రహీంపట్నంలో మార్చి 31న జరిగే సంతాప సభ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు తరలివచ్చి సంతాప సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విడుదల కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నర్సగిరి,భవన నిర్మాణ నాయకుడు శీను,ఎయిర్పోర్ట్ కాలనీ శాఖ కార్యదర్శి రాజు,ఇన్సప్,మండల నాయకుడు ఉమర్ జైన్,రాములు.ఈరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

భారీగా పాల్గొన్న భక్తులు సీతారాముల కళ్యాణం

తిలకించిన భక్తులు అనంతరం అన్నప్రసాదాలు వితరణ



తార్నాక మార్చ్ 27 (నేటి శుభోదయ) ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు అంటే దేశంలో ప్రతి ఇంట్లో పండగ వాతావరణం ఉంటుందని నిర్వాహకులు అన్నారు. దానితోపాటు హిందువులలో విపరీతమైన దేశభక్తి, దైవభక్తి ఏర్పడతాయి. తార్నాక విజయపురి కాలనీలోని శ్రీ బాల ప్రసన్న ఆంజనేయ శివాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరాముడు సీతమ్మకు కళ్యాణం నిర్వహించారు. కొంతమంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టి, వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం శాంతియుతంగా, భక్తిమయ వాతావరణంలో సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## చిన్నమారుర్ గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం

పట్టువస్త్రాలు సమర్పించిన దాసరి రవీందర్ దంపతులు

రైతు కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు

చిన్నమారుర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్



చిన్నంబావి మండలం నేటిశుభోదయ:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామంలో చారిత్రాత్మక పుణ్య క్షేత్రం అని పిలువబడే శ్రీరాముల వారి టెంపుల్ లో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. లోక కల్యాణం కోసం జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ రైతు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు హోటల్ మహేష్ కుటుంబ సభ్యులు శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అన్నదానం చేయించడం జరిగింది. పోగుల రామస్వామి దంపతులు ప్రతి సంవత్సరం రాముల వారి కళ్యాణం సందర్భంగా బెల్లం పానకం భక్తులకు దానం చేయడం జరుగుతుంది. గ్రామ రైతు కమిటీ దేవాలయ కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దాసరి రవీందర్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. జై శ్రీరామ్, జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దాసరి రవీందర్ దంపతులు, దేవాలయ కమిటీ సభ్యులు గుండ వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి, వారాల శ్రీనివాసులు, గొల్ల మద్దిలేటి, గిరెడ్డి నారాయణరెడ్డి, మేడిపల్లి రవీందర్ రెడ్డి, పోగుల రామస్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, గ్రామ ఉపసర్పంచ్ పింజరి భాష, గ్రామంలోని అందరూ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరులో శ్రీరాముని శోభ యాత్ర

శోభ యాత్రలో పాల్గొన్న సుదర్శన్ గౌడ్,సిఐ నర్సయ్య, ఎర్రవెల్లి నాగరాజు చారి

ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల భరతనాట్యం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో శ్రీరాముని శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,సీఐ నర్సయ్య, బిజెపి పార్టీ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి హాజరయ్యారు. శోభాయాత్రలో చిన్నారుల భరతనాట్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నాయకులు మాసుల రామకృష్ణ, మాసుల లక్ష్మయ్య, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కటికే జాంగిర్,వెంకటేష్ ముదిరాజ్, వేణుగోపాల్ చారి,వడ్ల విష్ణు, బ్యాంకు సురేష్,చింత సాయి తేజేశ్వర్,బాలు,అరవింద్ మిర్జా, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటా

ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్



రాజేంద్రనగర్, మార్చి27(నేటి శుభోదయ):క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటానని,ఏ పని ఉన్నా తన దగ్గరకు వచ్చి చేయించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు.నూతనంగా నియమితులైన రాజేంద్రనగర్ పాస్టర్స్ పెలోషిప్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ న్ను మర్యాద పూర్వకంగా కలిసారు.మీ సహకారం ఉండాలని కోరారు.దానికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..ఎలాంటి పని ఉన్నా వచ్చి చేయించుకోవాలన్నారు.అందరు కలసి మెలసి ఉండాలన్నారు.ఎమ్మెల్యేను కలసిన వారిలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్,ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు,కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్,సంయుక్త కార్యదర్శి పాస్టర్ సోమారం రాజ్ కుమార్,కమిటీ సభ్యులు పాస్టర్ ఎం విజయ్ కుమార్,పాస్టర్ యేసు రత్నం,పాస్టర్ గుంటి డానియేల్,పాస్టర్ గోపాల్ నాయక్,బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు.



రాజేంద్రనగర్, హైదరాబాద్,మార్చి 27(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా,శ్రీ సీతారాములు దీవెనలు అందించాలని ప్రార్థించారు.శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడు,జగన్మాత సీతాదేవిని వివాహమాడే పర్వదినముగా శ్రీరామ నవమిని జరుపుకుంటారని కేసీఆర్ తెలిపారు.భారతీయ సాంస్కృతిక సామాజిక కుటుంబ జీవన గమనంలో,సంప్రదాయాలు విలువలకు,ధర్మానికి ప్రాధాన్యతనిస్తూ సాగిన శ్రీ సీతారాముల భార్యాభర్తల బంధానికి,హిందూ మత సాంప్రదాయంలో పవిత్రమైన స్థానం ఉన్నదని కేసీఆర్ అన్నారు.పలు కష్టాలు త్యాగాలతో కాలపరీక్షలను నెగ్గి నిలిచిన సీతారాముల ప్రేమ బంధం అజరామరం,ఆదర్శనీయం అని కేసీఆర్ తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా,ప్రజలంతా సుఖ శాంతులతో జీవించేలా,శ్రీ సీతారాముల చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలకు అందాలని కేసీఆర్ ప్రార్థించారు.

# అయోధ్య రామయ్యను తాకిన సూర్యకిరణాలు



ఉత్తరప్రదేశ్, నేటి శుభోదయ ::: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య రామ మందిరంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. శుక్రవారం సరిగ్గా మ. 12 గంటలకు రామ్ లల్లా నుదుటిపై సూర్య కిరణాలు పడ్డాయి. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు రామాలయానికి పోటెత్తారు. దీన్ని కళ్లారా వీక్షించిన వారంతా భక్తపారవశ్యంతో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. సూర్యతిలకానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో
# పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నందు పలు డివిజన్లలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు సి హెచ్ రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్,నాయకులు బోజెండ్ల రామ్మోహన్,బండారి శ్రీను, యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్, మాటేటి కిరణ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు వాంకుడోత్ సురేష్,బాలాజీ, రాధాకృష్ణ, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు, కంచర్ల దయాకర్, గౌతమ్ బాబా, మోరంపూడి సాయి, రమేష్, రవి, రాము జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఆద్యంతం వైభవోపేతంగా
# శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

**- రూ 351 కోట్లతో తొలిదశ దేవాలయ పునరాభివృద్ధి పనులు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆలయ పునరాభివృద్ధి భూమిపూజలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పేలా, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్నిదక్షిణఅయోధ్యగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ముందుగా భద్రాచలం దేవాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ లో భాగంగా రూ. 351 కోట్లతో చేపట్టనున్న తొలిదశ అభివృద్ధి పనులకు, గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ భూమిపూజలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2027లోరానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం పునరాభివృద్ధి ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రూ.568 కోట్లతో మూడు దశల్లో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. రెండో దశలో రూ.108 కోట్ల నిధులను వెచ్చిస్తుందని తెలియజేశారు. దక్షిణ అయోధ్యగా, ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రచలాన్ని తీర్చిదిద్దాలని ప్రజాప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. శ్రీ సీతారామచంద్రులవారి ఆశీస్సులతో ఆలయాభివృద్ధి పనులు సజావుగా జరగాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోదంగూడలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహణ



నేటి శుభోదయ వికారాబాద్ 27 మార్చి :వికారాబాద్ మండలం గోదంగూడ గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి మరియు ఆయన సతీమణి కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల పూజల్లో భాగస్వాములయ్యారు. గ్రామ దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి భావంతో నిండిన వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మహిపాల్ రెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాముని ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మరింత పెరగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు ఆనందంగా ఉత్సవాన్ని జరుపుకున్నారు.

# రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం.



రాజేంద్రనగర్,మార్చి 27 నేటి శుభోదయ):శ్రీ సీతారామ కళ్యాణం వేడుకలు రాజేంద్రనగర్ లోని హరిహర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ అంగరంగ వైభవంగా జరిగిందని అనంత చారి ప్రధాన అర్చకులు తెలిపారు. అనంతరం వేముల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు కళ్యాణోత్సవంలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.దీంతో రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు.భద్రాచలంలో సీతారాముల కళ్యాణోత్సవ సమయంలో ఇక్కడ సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగిందన్నారు.ఆతనంతరం భక్తులకు మహా అన్నదాన వితరణ నిర్వహించి,స్వామివారి ఉస్తవ విగ్రహాలను ఊరేగింపు మొదలుకొని తలంబ్రాలు వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది అన్నారు.అందుకు భక్తులందరూ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు.

# ఖమ్మం-బస్తర్ కారిడార్ ను నాలుగు లైన్లుగా విస్తరించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ, మధ్య భారతానికి వ్యూహాత్మక జీవనాధారమైన ఖమ్మం- బస్తర్ కారిడార్‌ను వెంటనే నాలుగు లేన్లుగా విస్తరించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తూర్పు తెలంగాణ, దానిని ఆనుకుని ఉన్న ప్రాంతాలలో అనుసంధానం, భద్రత,ఆర్థికాభివృద్ధిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే ఒక కీలకమైన మౌలిక సదుపాయాల లోపం గురించి దృష్టి సారించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హై-స్పీడ్ కారిడార్ల ద్వారా హైదరాబాద్ నుండి ఖమ్మం వరకు ఉన్న రహదారి మార్గంలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నదన్నారు.అయితే, ఖమ్మం వెలుపల కొత్తగూడెం-భద్రాచలం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతాల అనుసంధానం నిర్లక్ష్యానికి గురైందన్నారు. వ్యూహాత్మకంగా ఇది అత్యంత కీలకమైన ఒక జీవనాడి అని, దీనిని ఒడిషా వైపు కూడా అనుసంధానం చేయొచ్చని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రాజ్యసభలో శుక్రవారం ఆయన జీరో అవర్ లో మాట్లాడుతూ,ఈ కారిడార్ కేవలం ఒక రహదారి మాత్రమే కాదని,ఇది తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానించే వ్యూహాత్మకమైనదని చెప్పారు.ఈ నెట్‌వర్క్‌కు కొత్తగూడెం కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు.సింగరేణి బొగ్గు క్షేత్రాలు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ప్రధాన పరిశ్రమలకు నిలయమైన కొత్తగూడెం-పాల్వంచలు తెలంగాణ పారిశ్రామిక, ఇంధన వెన్నెముకగా ఉన్నాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్నా కూడా ఖమ్మం దాటాక ఈ ప్రాంతంలో రహదారి మౌలిక సదుపాయాలు సరిగా లేవని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.ఈ ప్రాంతం గుండా వెళ్లే వాహనాలు తరుచూ ట్రాఫిక్ రద్దీలో చిక్కుకోవాల్సి వస్తున్నదని వివరించారు.

ఖమ్మం-కొత్తగూడెం-భద్రాచలం-బస్తర్ కారిడార్ ను వెంటనే నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నాలుగు లేన్ల కారిడార్ కొత్తగూడెంను త్రిరాష్ట్ర లాజిస్టిక్స్ కేంద్రంగా రూపుదాల్చి రాష్ట్రాల మధ్య బొగ్గు, ఖనిజాలు, అటవీ ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువుల నిరాటంక రవాణాను సులభతరం చేస్తుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ రహదారి అత్యంత గిరిజన, వెనుకబడిన ప్రాంతాల గుండా వెడుతుందని, ఈ అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ వర్గాలను ప్రధాన ఆర్థిక వ్యవస్థలో ఏకీకృతం చేయొచ్చని,విద్య, ఆరోగ్య సంరక్షణ, మార్కెట్లను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు బస్తర్,సుక్మా వైపు విస్తరించి ఉన్న ప్రాంతాలతో సహా ఇది నక్సల్ ప్రభావిత ప్రాంతమని, మౌలిక సదుపాయాలు కేవలం అభివృద్ధి మాత్రమే కాదు అని,అవి భద్రతా దళాలకు, పరిపాలనకు, స్థిరత్వానికి ఒక వ్యూహాత్మక అవసరం అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అదనంగా ఈ కారిడార్ హైదరాబాద్ నుండి బస్తర్ అనుసంధాన్ని మరింత బలోపేతం చేసి, దీనిని ప్రత్యక్ష ఆర్థిక, మానవతా జీవనాడిగా మారుస్తుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఖమ్మం వరకు పటిష్టమైన కారిడార్లను నిర్మించామని, అత్యంత కీలకమైన లోపించిన అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ దార్శనికతను పూర్తి చేయాల్సి ఉందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఈ కారిడార్ ఆర్థిక, సామాజిక వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తించి, దీనిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం తగు ప్రాధాన్యతనిచ్చి అనుమతులు మంజూరు చేయాల్సిందిగా ఆయన కోరారు.దీంతో,మూడు రాష్ట్రాల అనుసంధానానికి, అభివృద్ధికి కొత్తగూడెం కేంద్ర బిందువుగా ఆవిర్భవిస్తుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డిలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రం అందజేత

**- కొత్తగూడెం (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ చారిత్రక ప్రాముఖ్యత రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలోని కొత్తగూడెం (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ చారిత్రక ప్రాముఖ్యత, నిరంతర సేవలను దృష్టిలో పెట్టుకుని డివిజన్ ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి పర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.ఈ రైల్వే స్టేషన్ మూలాలు 1932లో బ్రిటిష్ కాలం నాటివని, వేగంగా విస్తరిస్తున్న సింగరేణి బొగ్గు క్షేత్రాలకు సేవలు అందించడానికి గాను దీనిని "భద్రాచలం రోడ్"గా అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు తెలిపారు.వారు పార్లమెంట్ ప్రాంగణంలో శుక్రవారం మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఆ కాలం నాటి చారిత్రక పత్రాలు, అరుదైన ఛాయాచిత్రాలు, రైల్వే, మైనింగ్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ స్టేషన్ ఒక వ్యూహాత్మక బొగ్గు రవాణా కేంద్రంగా ఎలా రూపుదాల్చిందో ఇవిస్పష్టం చేస్తాయని రవిచంద్ర, సురేష్ రెడ్డిలు మంత్రికి వివరించారు. శతాబ్ద కాలంగా కొత్తగూడెం దేశానికి విద్యుత్ సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని వారు చెప్పారు.ఇది బ్రిటిష్ కాలంలో బొగ్గు వెలికితీత, రవాణాను సాధ్యం చేసిందని తెలిపారు.ఇది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు ప్రధాన కేంద్రంగా కొనసాగుతున్నదని,భారతీయ రైల్వేలో సరుకు రవాణా ఆదాయానికి కీలకమైనదని తన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇంత గొప్ప వారసత్వం ఉన్నా కూడా భారతీయ రైల్వే చరిత్రలో కొత్తగూడెం స్టేషన్ తగిన గుర్తింపు లేని కీలకమైన ది మిగిలిపోయిందని వారు మంత్రి దృష్టికి తెచ్చారు.ఈ రోజు కొత్తగూడెంలో అనేక ప్రధాన రైల్వే ప్రాజెక్టులు కేంద్రీకృతమవుతున్నాయని ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డిలు మంత్రికి తెలిపారు.కొత్తగూడెం-కిరండల్,మల్కన్ గిరి-భద్రాచలం జునాగఢ్- మల్కన్‌గిరి- భద్రాచలం కారిడార్,ప్రతిపాదిత కొత్తగూడెం-సత్తుపల్లి-కొవ్వూరు మార్గాలు అని వినతిపత్రంలో ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఈ ప్రాంతం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే ఒక ప్రధాన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని ఎంపీ రవిచంద్ర తెలిపారు.2032లో కొత్తగూడెం రైల్వే స్టేషన్ 100 ఏళ్ల మైలురాయిని చేరుకోనున్న తరుణంలో, ఈ చారిత్రాత్మక స్టేషన్‌కు తగిన గుర్తింపు లభించాలనేది ప్రజల చిరకాల ఆకాంక్ష అని ఆయన మంత్రికి వివరించారు.కొత్తగూడెంలో రైల్వే డివిజన్ ఏర్పాటు కేవలం అభివృద్ధి డిమాండ్ మాత్రమే కాదని, 1932 నుండి దాని చారిత్రక సహకారం,బొగ్గు, ఖనిజ రవాణాలో ప్రాముఖ్యత కలిగి ఉన్నదని,జాతీయ రైల్వే కేంద్రంగా భవిష్యత్తులో పాత్ర పోషించనున్నదని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఇలాంటి చర్య కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని, మౌలిక సదుపాయాల నిర్వహణను మరింత బలోపేతం చేస్తుందని, ముఖ్యంగా గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లోని లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన వివరించారు.కొత్తగూడెంను రైల్వే డివిజన్ గా ప్రకటించి అభివృద్ధి పర్చేందుకు వీలైనంత తొందరగా సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని మొదలు పెట్టాల్సిందిగా కోరారు. వందేళ్ల మైలురాయి (1932-2032) దృష్ట్యా ఈ ప్రతిపాదనను పరిగణించాల్సిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు.కొత్తగూడెం దశాబ్దాలుగా దేశ ఇంధన అవసరాలకు తోడ్పడుతోందని, శతాబ్దకాలం పూర్తి చేసుకుంటున్న ఈ తరుణంలో, ఇది గుర్తింపు, పెట్టుబడులు, సంస్థాగత హోదాకు అర్హమైనదని ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డిలు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వివరించారు.

## సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఘనంగా అన్నదాన చేసిన దేవభక్తుని కిషోర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ సర్పంచ్ లకావత్ బాలాజీ శాంతి, దంపతులు,కుమారుడు కోడలు లకావత్ లాల్ శ్రీ కావ్య, ఈ కళ్యాణం సందర్భంగా ఖమ్మం నగరంలో భక్తి, సేవాభావం కలిసి సాక్షాత్కారమయ్యాయి. మహా అన్నదాన దాతగా ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు ముందుండి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 8వ డివిజన్ గోపాలపురం ఖమ్మం ప్రాంతానికి చెందిన విస్తృత స్థాయిలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వందలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటి చెప్పారు.కల్యాణ మహోత్సవ వేళ నిర్వహించిన, ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల ప్రశంసలను పొందుతూ, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించింది. సేవాభావంతో,నిర్వహించిన ,ఈ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అర్జేసి కృష్ణ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తి గత సహాయకులు రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు సురేష్, తది తరులు పాల్గొన్నారు.



## మణికొండ క్వార్టర్స్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్
# కస్తూరి నరేందర్ ముదిరాజ్



రాజేంద్రనగర్,మార్చి27 (నేటి శుభోదయ):శ్రీ రామ నవమి పురస్కరించుకొని మణికొండ క్వార్టర్స్ లో పూజలు నిర్వహించిన మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకులు జితేందర్ మెరుగు,యాలల నరేష్,కిరణ్ కుమార్,మల్లేష్,మహేష్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి,మోహన కృష్ణ,శ్రీనివాస్,జ్ఞానేశ్వర్,భాస్కర్ రెడ్డి,మల్లేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం మహోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామనవమి సందర్భంగా పాలేరు నియోజకవర్గం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టు వస్త్రాలు , ముత్యాల తలంబ్రాలు , మాంగల్య సూత్రాలను మేళతాళ్ళలతో, డప్పు వాయిద్యలతో ఊరేగించుకుంటూ తీసుకొని వచ్చి కుల మతాలకు అతీతంగా సాంప్రదాయ పద్ధతిలో వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం జరిపించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పఠాన్ యాకూబ్ షావలి (పాష) , ఉపాధ్యక్షులు బెక్కం కనకయ్య , కార్యదర్శి వల్లభనేని సాయిచరణ్ , సహయ కార్యదర్శి కనకుల జాన్ రెడ్డి , కోశాధికారి రుద్రగాని మాధవరావు , కన్వీనర్ మహమ్మద్ సిరాజ్ ,లారీ యజమానులు కమిటీ సభ్యులు , డ్రైవర్లు క్లీనర్స్ ట్రాన్స్పోర్ట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన కార్పోరేటర్
# కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సారధి నగర్ లోని శ్రీరామ మందిరం వద్ద నిర్వహిస్తున్న వ వార్షికోత్సవం లో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణానికి 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మంగళ వాయిద్యాలతో మహిళలందరూ సామూహికంగా సీతారాముల మీద అమితమైన భక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణానికి సంబంధించి సామాగ్రిని వెంట తీసుకొని వెళ్లారు. తలంబ్రాలు తీసుకొని వెళ్తుంటే మహిళలు వారి ఇళ్ళ ముందు స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగం అంజయ్య, వంగాల వెంకటేశ్వర్లు, చేతి కృష్ణ, వేల్పుల రమణ, తొగరు భాస్కర్, కన్నం రమేష్, బాల్దే నాగేశ్వరరావు, శనిగరం ఉప్పలయ్య, జెట్ట కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వరరావు, చుంచు వెంకటేశ్వర్లు, దాచేపల్లి మల్లయ్య, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు మంగ యాదయ్య, బాలం బిక్షం, ఎమ్మే రామకృష్ణ, గోనెల రవిశంకర్, తవిడ బోయిన శ్రీనివాస్, బుంగ శ్రీనివాస్, చిందం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న టిపిసిసి సెక్రెటరీ సెక్రెటరీ, మాజీ కార్పొరేటర్ ఎం ఆర్ శ్రీనివాసరావు

సికింద్రాబాద్



నేటి శుభోదయ ప్రతినిధి:సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సెక్రెటరీ మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరామనవమి హిందువులకు మంచి పండగానే దానితోపాటు దేవుని కళ్యాణం చేయడం లోక కళ్యాణానికి మంచిదన్నారు. ఈరోజు సేవించే వడపప్పు పానకం లో ఆయుర్వేదం దాగి ఉందని వాటిని సేవించడం వల్ల ఎండాకాలం తట్టుకునే శక్తి మానవులకు వచ్చే విధంగా మన పూర్వీకులు దేవుని ప్రసాదం రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఎంతోమంది భక్తులు శ్రీరామనవమి సందర్భంగా అన్న వితరణ చేయడం సంతోషం అన్నారు. హిందువులు అందరూ ఏకతాటిపై వచ్చి హిందూ దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు హిందువులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన సమిష్టిగా ఏకమై ఎదురుకోవాలని ఈ సందర్భంగా ఎం ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## కాపవరంలో ఘరానా దొంగతనం

– గృహిణిని బెదిరించి సుమారు 150 గ్రాముల బంగారం దోచుకున్న గుర్తుతెలియని దుండగులు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. గ్రామంలోని బజాజ్ బైక్ సర్వీస్ సెంటర్ సమీపంలో నివసించే ముంద్రు పద్మ ఇంట్లో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు చొరబడ్డారని తెలిపారు. ముంద్రుపద్మ స్థానిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆ రోజు రాత్రి 8 గంటలకు లండన్‌లో నివసిస్తున్న తన కుమారుడితో మాట్లాడి నిద్రించినట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను బెదిరించి చేతులు, కాళ్లు కట్టివేశారు. భయంతో స్పృహ కోల్పోయిన పద్మ శుక్రవారం ఉదయం వరకు అదే స్థితిలో పడి ఉంది. ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఆమె కేకలు విన్న పొరుగువారు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆమె కట్లు విప్పారు.





విచారణలో గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 150 గ్రాములకు పైగా బంగారు నగలు, ఒక సెల్‌ఫోన్ దొంగిలించినట్లు వెల్లడైంది. కోరుకొండ సిఐ వివరాల మేరకు కోరుకొండ పోలీసులు కేసు నమోదు చేసి బృందాలు గా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును త్వరలోనే చేదిస్తామని పోలీసులు తెలియజేసారు.

### ప్రఖ్యాత 'రామదుర్గం' కొండపై శ్రీ సీతారాముల ఆలయంలో

## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పూజలు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె);సీతానగరం మండలానికి సమీపంలో ఏజెన్సీ ప్రాంతంలో రామదుర్గం కొండపై కొలువై ఉన్నా రాముల వారి ఆలయంలో శ్రీరామనవమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అత్యంత ఘనంగా జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. 'ధర్మానికి ప్రతిరూపం.. ఆదర్శ పాలనకు నిదర్శనం.. ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ.. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు..తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఏ.పి.ఆర్. చౌదరి, జనసేన సీనియర్ నాయకులు డా. అడపా శ్రీనివాస్, బి.జె.పి.అధ్యక్షుడు అడపా సుధీర్ కుమార్, జనసేన మండల నాయకులు డా. రవి శంకర్, వీరమహిళ అరుణ కుమారి, ఆలయ కమిటీ నిర్వాహకులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి, నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# కవాడిగూడ సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు

**జిహెచ్ఎంసి ఖజానాకు భారీ గండి అక్రమ నిర్మాణాలతో**
**అక్రమ నిర్మాణాలతో అధికారుల జేబులు ఫుల్ ప్రభుత్వ ఖజానా నీల్ అంటున్న స్థానికులు**
**కవాడిగూడ సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు అధికారుల సహకారం చైన్మెన్ ల చేతివాటం**
**అక్రమ నిర్మాణాల సీజింగ్ నాటకం పత్రికల్లో కథనంతో ఫైల్ క్లోజ్ చేస్తున్న అధికారులు**
**అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చాం, సీజింగ్ చేశాం ఫైల్ క్లోజ్ చేశాం అయినా ఆగని పనులు**
**గృహప్రవేశాలకు సిద్ధం అవుతున్న అక్రమ నిర్మాణాలు**
**ఏసీబీ దాడులకు భయపడని అధికారులు**
**పట్టించుకోని ప్రభుత్వం**

హైదరాబాద్ మార్చ్ 27 (నేటి శుభోదయ) కవాడిగూడ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల అడ్డగోలుకు అడ్డుకట్ట పడాల్సిన అధికారులు చేతులెత్తేసినట్టే కనిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ నిబంధనలు, చట్టాలు అన్నీ పక్కన పెట్టి నిర్మాణాలు సాగుతున్నా వాటిపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మౌనం వహించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోందని స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా ? లేక అవినీతితో విస్తరించిందా కవాడిగూడ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు విస్తరిస్తున్నాయనే ఆరోపణలు కొత్తవి కావు, కానీ ఇటీవల పరిస్థితి మరింత దిగజారినట్లు స్థానికులు చెబుతున్నారు. అక్రమ నిర్మాణాలు ఎత్తుకు ఎత్తుకు ఎదుగుతుంటే, వాటిని అరికట్టాల్సిన అధికారులు మాత్రం కళ్లుచెదిరినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.ప్రత్యేకంగా రామ్ గోపాల్ పేటలో జరుగుతున్న నిర్మాణాలపై తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీగా లంచాలు తీసుకొని, అన్ని నిబంధనలు ఉల్లంఘిస్తూ ఆకాశాన్ని తాకే నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదులు, మీడియా కథనాలు వచ్చినా కూడా అధికారులు స్పందించకపోవడం వెనుక పెద్ద స్థాయిలో అవినీతి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ నిర్మాణం చేస్తున్నటువంటి పక్కింటి నెంబర్ 2-4-65/68 వద్ద నిర్మాణం అయితే పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని తెలుస్తోంది. సెల్లార్ నిర్మాణం అనుమతి లేకుండా చేపట్టడమే కాకుండా, అదనపు అంతస్తులు నిర్మించడం ద్వారా భవన నిర్మాణ నియమాలను పూర్తిగా ధిక్కరించారు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోందని, స్థానికులు తెలుపుతున్నారు. అదేవిధంగా ఆవుల మందా ప్రాంతంలో ఎదురింటి నెంబర్ 3-2-36 వద్ద కూడా భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతోంది. అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుండగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం పూర్తికి దగ్గరపడిందని, ఈ రెండు




నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప, కూల్చివేత చర్యలు చేపట్టకపోవడం అధికారుల వైఖరిని ప్రశ్నార్థకం చేస్తోంది."నోటీసులు ఇవ్వడం ఒకటైనా అమలు చేయడం కూడా బాధ్యత కాదా " అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం ఫైళ్లకే పరిమితం కావడం వెనుక కారణాలేమిటని నిలదీస్తున్నారు.మరోవైపు, టౌన్ ప్లానింగ్ విభాగంలోని కొందరు అధికారులు "వసూల్ రాజాలు"గా మారిపోయారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లి చర్యలు తీసుకోవాల్సింది పోయి, లావాదేవీలు జరిపి వాటిని కొనసాగించేందుకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపించడం ఆందోళనకరం మారింది. ఈ పరిస్థితి చూస్తుంటే అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన వారు వాటిని ప్రోత్సహిస్తున్నారనే భావన కలిగిస్తుందన్న స్థానికులు.డిప్యూటీ జోనల్ కమిషనర్లు కూడా ఈ వ్యవహారంపై మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా స్పందించకపోవడం వెనుక కారణం ఏమిటి ఇది నిర్లక్ష్యమా లేక మౌనం వెనుక మరేదైనా ఉందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారులు మౌనంగా ఉండటం ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తోందని,అక్రమ నిర్మాణాలు కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ఇవి భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని, సరైన అనుమతులు లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన భవనాలు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, ఇలాంటి నిర్మాణాలు పెరగడం వల్ల పక్కింటి ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని,అదే సమయంలో, ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేయడం వల్ల ఫీజులు, పన్నులు కోల్పోతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి భారీగా గండి పడుతోందని, అయినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ పుష్పలత స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా అన్న ఆశతో స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే కూల్చివేసి, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక కమిషనర్ ఆర్ వి కర్ణన్ పై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, వాటిని అరికట్టడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించకపోతే, దిగువ స్థాయి అధికారుల నిర్లక్ష్యం, అవినీతి మరింత పెరుగుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారా లేక అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆదాయం, నగర అభివృద్ధి అన్నీ పణంగా పెట్టి అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే, మౌనం వహించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయాత కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని, కవాడిగూడ సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టడం అసాధ్యం అవుతుందని స్థానికులు మండిపడుతున్నారు.



## భద్రాచల సీతారాముల కళ్యాణ మహోత్సవం

# ఎంత వైభవంగా జరుగుతుందో

**నర్కుడ అమ్మపల్లి సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**





రాజేంద్ర నగర్,మార్చి27(నేటి శుభోదయ):భద్రాచల సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చూడముచ్చటగా ఏ విధంగా జరుగుతుందో అదే తరహాలో నర్కుడ అమ్మపల్లి సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.మంగళవారం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని అమ్మపల్లి సీతారాముల కళ్యాణ మహోత్సవనికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన సొంత నిధులతో సీతారాములకు పట్టు వస్త్రాలు,తలంబ్రాలు అందజేయడం జరిగిందని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మపల్లి సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో చూడముచ్చటగా,అత్యంత వైభవంగా భద్రాచలం రాముడి కళ్యాణం తిలకించినంత వైభవంగా ఉంటుందని ఆయన సూచించారు.శంషాబాద్ మండలంలోని ప్రజలంతా తండోపతండాలుగా విచ్చేసి సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములై స్వామివారికి కళ్యాణ నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.గర్భాలయంలో అమ్మపల్లి సీతారాములు,లక్ష్మణ విగ్రహమూర్తులు ఏకశిలా పై ఉండడమే ఈ దేవాలయానికి అత్యంత శక్తివంతంగా విరజిల్లుతుందన్నారు.ఇలాంటి దేవాలయంలో సినిమాలు,సీరియలు ఇక్కడ షూటింగ్ చేస్తే తప్పకుండా విజయం తథ్యం అవుతుందని నమ్మకంతో ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా అనే తారతమ్యం లేకుండా అధిక సంఖ్యలో విచ్చేసి సీతారాముల దర్శనం చేసుకోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్,సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నిరటి మహేష్ ముదిరాజ్,కోలన్ మహేందర్ రెడ్డి,కోడి గంటి చంద్ర రెడ్డి,గణేష్ గుప్తా,హి శివాజీ,ధనుంజయ్,తోంట అశోక్, జంగయ్య, ఆలయ ధర్మ కర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు విచ్చేసి సీతారాముల కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని బాపట్ల డిఎస్పీ జగదీష్ నాయక్



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్)మార్చి 27 :బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాలతో బాపట్ల డిఎస్పీ జగదీష్ నాయక్ నేతృత్వంలో మోటర్ వాహనాల తనకి అధికారులు పోలీసులు బాపట్ల నుండి బెంగళూరు హైదరాబాద్ సుధీర ప్రాంతాలకు వెళ్లే బస్సులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డ్రైవర్లకు సూచనలు చేశారు. బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఏ విధంగా బయటికి వెళ్లాలో కూడా డ్రైవర్లు ముందస్తుగానే ప్రయాణికులకు తెలియజేయాలని బాపట్ల డిఎస్పి జగదీష్ నాయక్ చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై నడిచే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి జగదీష్ నాయక్, రూరల్ సీఐ ప్రభాకర్ రావు రూరల్ ఎస్సై శ్రీనివాస్ రావు,ఎస్సై అలేఖ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

